నీలగిరి నిత్యపద్యం
ఆటవెలది
పప్పుచారు కూర బహుపసందుగనుండు
పలురకములు
వలదువలదు వినుము
వ్యయము కాదు డబ్బు వ్యర్థమవదు తిండి
తెలుసుకున్నవారె తెలివిపరులు
మీ
విజయప్రసాద్ నలుమాసు
కవి,తెలుగు బోధకులు

RNI - TELTEL/2023/87644

# నీలగిరి ఎక్స్‌ప్రెస్

తెలుగు దిన పత్రిక



విలేకరులు కావలెను

తెలంగాణ &ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో (నీలగిరి ఎక్స్ ప్రెస్):
& చైతన్య గళం ఛానల్ లో పని చేయుటకు
- బ్యూరో ఇన్చార్జ్ లు- జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు -ఇన్చార్జ్ లు
- మండల రిపోర్టర్ లు
- క్రైమ్ రిపోర్టర్ లు
-జిల్లాల వారిగా ఆడ్ ఇన్చార్జ్ లు కావలెను. వివరాలకు మా
WHATS APP నంబర్:-
9705770909 సంప్రదించండి.



సంచిక : 204 | సంపుటి : 3 | తెలంగాణ | ఆంధ్రప్రదేశ్ | సోమవారం | 3-11-2025 పేజీలు -8 | వెల: రూ. 5.00






# ప్రపంచకప్ మనదే..

## ప్రపంచ కప్ విజేతగా టీమిండియా..!

- దశాబ్దాల కల సాకారం..
- అర్థ శతకాలతో మెరిసిన షఫాలీ, దీప్తి






**న్యూఢిల్లీ** నవంబర్ 2(నీలగిరి ఎక్స్ ప్రెస్)
భారత మహిళల క్రికెట్‌లో కొత్త అధ్యాయం మొదలైంది. సుదీర్ఘ నిరీక్షణకు తెరదించుతూ వన్డే వరల్డ్ కప్‌ను కైవసం చేసుకుంది టీమిండియా. 2005, 2017లో మిథాలీ రాజ్ బృందం చేజారిన ప్రపంచకప్‌ను సొంతగడ్డపై పట్టేసింది హర్మన్‌ప్రీత్ కౌర్. డీవై పాటిల్ మైదానంలో ఓపెనర్ షఫాలీ వర్మ(87 : 2-36), దీప్తి శర్మ(58 : 5-39)లు ఆల్‌రౌండ్ షోతో భారత్ మొట్టమొదటిసారి ఛాంపియన్‌గా అవతరించగా.. తొలిసారి ఫైనల్ చేరిన దక్షిణాఫ్రికా కప్ కల చెదిరింది. బ్యాట్‌తో, బంతితో సఫారీలను దెబ్బతీసిన షఫాలీ 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్'గా ఎంపికైంది. ఆల్‌రౌండర్ దీప్తి శర్మకు 'ప్లేయర్ ఆఫ్ ది సిరీస్' అవార్డు దక్కింది.

-మిగతా 2 లో



## పెద్దలను వదిలి పేదలపై 'హైడ్రా' జులుం

- 500 రోజుల్లో మళ్లీ కేసీఆర్ ప్రభుత్వం
- బాధ్యతతో హైడ్రా బాధితులకు న్యాయం చేస్తాం
- హైడ్రా అరాచకాలపై కేటీఆర్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్

**హైదరాబాద్** నవంబర్ 2(నీలగిరి ఎక్స్ ప్రెస్)
కాంగ్రెస్ ప్రభుత్వం హైడ్రా పేరుతో పెద్దల జోలికి వెళ్లకుండా కేవలం పేదలపై అరాచకాలకు పాల్పడుతుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. ఆదివారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఆయన హైడ్రా అరాచకాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 500 రోజుల్లో మళ్లీ కేసీఆర్ ప్రభుత్వం వస్తుందనీ, బాధ్యతతో హైడ్రా బాధితులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. గత కేసీఆర్ పాలనలో నగరం నిర్మాణాలతో నిండిపోయిందని గుర్తుచేశారు.

-మిగతా 2 లో



## సర్‌కి వ్యతిరేకంగా సుప్రీంకు సీఎం స్టాలిన్

- తమిళనాడులో మద్దతు ఇచ్చిన పార్టీలు
- అప్రజాస్వామ్యపద్ధతిలో ఈసీ వ్యవహారశైలి

**చెన్నై**
సమగ్ర ఓటర్ల సవరణ ప్రక్రియ (సర్)కి వ్యతిరేకంగా సుప్రీంకోర్టును ఆశ్రయించాలని తమిళనాడు ప్రభుత్వం నిర్ణయించింది. స్టాలిన్ అధ్యక్షతన బహుళ పార్టీల సమావేశం ఆదివారం జరిగింది. సర్‌కి వ్యతిరేకంగా సుప్రీంకోర్టులో పోరాడాలన్న తీర్మానాన్ని ఈ సమావేశం ఏకగ్రీవంగా ఆమోదించింది. బీహార్ సర్ కేసులో సుప్రీంకోర్టు ఇప్పటికీ తీర్పును వెలువరించలేదని, దీంతో ఈ ప్రక్రియ ప్రజాస్వామ్య, రాష్ట్ర ప్రజల ప్రయోజనాలకు విరుద్ధమని తీర్మానం విమర్శించింది. ఈ సమయంలో సర్ ఆమోద యోగ్యం కాదని, ఈ ప్రక్రియను విరమించుకోవాలని ఎన్నికల సంఘం (ఈసీ)ని కోరింది. లోపాలను తొలగించిన తర్వాత , సుప్రీంకోర్టు మార్గదర్శకాలకు అనుగుణంగా, 2026లో రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల తర్వాత తగిన సమయంలో పారదర్శకంగా దీనిని నిర్వహించాలని తీర్మానం పేర్కొంది. తమిళనాడులోని పలు రాజకీయ పార్టీలు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నప్పటికీ.. కేంద్రంలో ని ఎన్డీఏ ప్రభుత్వం చేతిలో 'కీలుబొమ్మ' అయిన ఈసీ అప్రజాస్వామిక పద్ధతిలో పనిచేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తీర్మానం పేర్కొంది. బీహార్‌లో సర్ పేరిట మైనారిటీలు, బీజేపీని వ్యతిరేకించే వారి ఓట్లను తొలగించారని, సుప్రీంకోర్టులో, బహిరంగంగా ఈ అంశంపై ప్రకటన చేయడంలో ఈసీ విఫలమైందని పేర్కొంది. తమిళనాడు సహా 11

-మిగతా 2 లో

# నేటి నుంచి హెలికాప్టర్ సర్వే

## స్వయంగా పర్యవేక్షించనున్న సీఎం రేవంత్, మంత్రి ఉత్తమ్

- ఎస్ఎల్‌బీసీ సొరంగం పనుల పునరుద్ధరణ కోసం నిర్వహణ
- నేడు మన్నెవారిపల్లికి రేవంత్






**హైదరాబాద్/నవంబర్ 2(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
శ్రీశైలం ఎడమ గట్టు కాల్వ (ఎస్ఎల్‌బీసీ) సొరంగం తవ్వకం పనుల పునరుద్ధరణలో భాగంగా సోమవారం హెలికాప్టర్‌తో 'మాగ్నెటిక్ జియోఫిజికల్ సర్వే'ను ప్రారంభించనున్నారు. సీఎం రేవంత్ రెడ్డి, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి సోమవారం నాగర్‌కర్నూలు జిల్లా మన్నేవారిపల్లి చేరుకుని సర్వేను పర్యవేక్షించనున్నారు. సర్వే జరిపే హెలికాప్టర్‌కు సమాంతరంగా మరో హెలికాప్టర్‌లో సీఎం, మంత్రి ప్రయాణిస్తూ పరిశీలిస్తారు. నేషనల్ జియోఫిజికల్ ఇన్‌స్టిట్యూట్ (ఎన్‌జీఆర్ఐ) శాస్త్రవేత్తల

-మిగతా 2 లో

# ఎలాంటి హింసను సహించం



- స్వేచ్ఛగా ఓటు వేయడానికి అన్ని చర్యలు తీసుకుంటం
- ఎన్నికల సంఘం దీనికి పూర్తి సిద్ధంగా ఉంది
- బీహార్ ఎన్నికలపై సీఈసీ జ్ఞానేశ్‌కుమార్

**కాన్పూర్**
బీహార్ అసెంబ్లీ ఎన్నికలో ఎలాంటి హింసను సహించమని ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్‌కుమార్ ఆదివారం స్పష్టం చేశారు. ఎన్నికల్లో ఓటర్లు శాంతియుతంగా, స్వేచ్ఛగా ఓటు వేయడానికి అన్ని చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఎన్నికల సంఘం దీనికి పూర్తి సిద్ధంగా ఉందని చెప్పారు. ఉత్తప్రదేశ్‌లోని కాన్పూర్‌లో విలేకరులతో మాట్లాడుతూ ఆయన విషయాన్ని తెలిపారు. పాలకపక్షమైనా, ప్రతిపక్షమైనా ఇసికి అందరూ సమానమేనని చెప్పారు. బీహార్‌లోని మోకామాలో జేఎస్‌పీ కార్యకర్త దులార్ చంద్ యాదవ్ హత్యను తీవ్రంగా పరిగణించిన ఈసీ , పాట్నా ఎస్పీ (గ్రామీణ), మరో ముగ్గురు అధికారులపై చర్యలు తీసుకున్న ఒక రోజు

-మిగతా 2 లో




## నవీన్ యాదవ్‌ను ఓడగొట్టేందుకు బీఆర్ఎస్ నేతల కుట్ర

- కాంగ్రెస్ పార్టీకి చెడ్డపేరు తెచ్చేలా హైడ్రా అధికారుల అత్యుత్సాహం
- దీనిపై హైడ్రా చీఫ్ దృష్టి పెట్టాలి
- కుట్రల అంశాన్ని సీఎం రేవంత్ రెడ్డి, టీపీసీసీ చీఫ్ మహేశ్ దృష్టికి తీసుకెళ్తా
- హైడ్రా దాడులను బీఆర్ఎస్ సోషల్ మీడియాలో ప్రచారం చేస్తోంది
- బీఆర్ఎస్ అనుకూల అధికారుల కుట్రలపై విచారణ చేయాల్సిన అవసరం ఉంది
- త్వరలో హైడ్రా బాధితులను కలిసి సీఎం దృష్టికి తీసుకెళ్తా: జగ్గారెడ్డి

**సంగారెడ్డి,** నవంబర్ 2(నీలగిరి ఎక్స్ ప్రెస్)
జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్‌ను ఓడించడానికి బీఆర్ఎస్ పార్టీ హైడ్రాను అడ్డం పెట్టుకొని కుట్రలు పన్నుతోందని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ తూర్పు జగ్గారెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. ఆదివారం సంగారెడ్డిలో ఆయన విలేకరుతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీకి, కాంగ్రెస్ ప్రభుత్వానికి చెడ్డపేరు తెచ్చేలా కొందరు హైడ్రా అధికారులు పనిచేస్తున్నట్లుగా అనుమానం కలుగుతోందన్నారు. అత్యుత్సాహం చూపుతున్న అధికారులపై హైడ్రా చీఫ్ రంగనాథ్ దృష్టిపెట్టాలని సూచించారు. హైడ్రా కూల్చివేతలను బీఆర్ఎస్ సోషల్ మీడియా విస్తృతంగా ప్రచారం చేస్తూ ఉప ఎన్నికలో లబ్ధిపొందాలని చూస్తోందని వివరించారు. ఈ విషయాన్ని సీఎం రేవంత్‌రెడ్డి, టీపీసీసీ చీఫ్ మహేశ్‌గౌడ్ దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు.

-మిగతా 2 లో

# బాహుబలి' ప్రయోగం సక్సెస్

## 'ఎల్‌వీఎం-3' ద్వారా ఉపగ్రహం నింగిలోకి

- నిర్దేశిత కక్ష్యలోకి చేరిన కమ్యూనికేషన్ శాటిలైట్
- భారత గడ్డపై నుంచి ఇప్పటివరకు ప్రయోగించిన భారీ ఉపగ్రహం ఇదే
- నౌకా దళానికి తోడ్పాటు అందించనున్న శాటిలైట్
- సాగర ప్రాంతంలో టెలి కమ్యూనికేషన్ సేవలు మెరుగుపరిచేందుకు దోహదం



**శ్రీహరికోట** నవంబర్ 2(నీలగిరి ఎక్స్ ప్రెస్)
భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) మరో అరుదైన ఘనతను సాధించింది. నవతరం, స్వదేశీ 'బాహుబలి' రాకెట్ ద్వారా భారత గడ్డపై నుంచి అత్యంత భారీ కమ్యూనికేషన్ శాటిలైట్‌ను ఆదివారం విజయవంతంగా ప్రయోగించింది. ఎల్‌వీఎం3-ఎం5 రాకెట్ ద్వారా 4,410 కేజీల బరువు గల కమ్యూనికేషన్ శాటిలైట్ సీఎంఎస్-03ని నిర్దేశిత కక్ష్యలోకి ప్రవేశపెట్టింది. శ్రీహరికోటలోని సతీశ్ ధావన్ అంతరిక్ష ప్రయోగ కేంద్రం నుంచి ఆదివారం సాయంత్రం 5.26 నిమిషాలకు ఈ ప్రయోగాన్ని నిర్వహించింది.

-మిగతా 2 లో



## లండన్ చేరుకున్న సిఎం దంపతులు

- లండన్ చేరుకున్న సిఎం దంపతులు

**అమరావతి** నవంబర్ 2(నీలగిరి ఎక్స్ ప్రెస్)
సిఎం చంద్రబాబు దంపతులు ఆదివారం రాత్రి లండన్‌కు చేరుకున్నారు. విమానాశ్రయంలో తెలుగు కుటుంబాలు వారికి స్వాగతం పలికాయి. ఈ నెల 4న ఎన్‌టిఆర్ మేనేజింగ్ ట్రస్టీ, హెరిటేజ్ ఫుడ్స్ ఎమ్‌డి నారా భువనేశ్వరికి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డైరెక్టర్స్ సంస్థ రెండు అవార్డులు అందించనుంది. డిస్టింగ్విస్డ్ ఫెలోషిప్2025 అవార్డు అందించనుంది. అలాగే హెరిటేజ్ ఫుడ్స్‌కు ఎక్సలెన్స్ ఇన్ కార్పొరేట్ గవర్నెన్స్ విభాగంలో లభించిన గోల్డెన్ పీకాక్ అవార్డును భువనేశ్వరి అదే వేదికపై అందుకోనున్నారు.

-మిగతా 2 లో

# ఎలాంటి హింసను సహించం

మొదటి తరువాయి

తరువాత సీఈసీ ఈ వ్యాఖ్యలు చేశారు. కాగా, ఈ హత్య కేసులో మోకామా జేడీ(యూ) అభ్యర్థి, మాజీ ఎమ్మెల్యే అనంత్ సింగ్‌ను ఆదివారం తెల్లవారుజామున పోలీసులు అరెస్టు చేశారు. అలాగే, మణికాంత్ ఠాకూర్, రంజీత్ రామ్ అనే ఇద్దర్ని కూడా పోలీసులు అరెస్టు చేశారు. బీహార్‌లోని ఓటర్లందరికీ ప్రజాస్వామ్య పండుగను నిర్వహించుకునే అవకాశం వస్తుదని, ఇది ఒక మోడల్ ఎన్నిక అవుతుందని జ్ఞానేశ్‌కుమార్ విశ్వాసం వ్యక్తం చేశారు. '243 మంది రిటర్నింగ్ అధికారులు, అదే సంఖ్యలో పరిశీలకులు, జిల్లా కలెక్టర్లు, పోలీసు సూపరింటెండెంట్లు, పోలీసు పరిశీలకులు, వ్యయ పరిశీలకులు అందరూ సిద్ధంగా ఉన్నారు. బీహార్ ఎన్నికలు కేవలం పారదర్శకతకు మాత్రమే కాకుండా సామర్థ్యం, నిరాడంబతర, ప్రజాస్వామ్యం యొక్క పండుగ స్ఫూర్తికి కూడా యావత్తు ప్రపంచానికి ఒక మోడల్‌గా నిలుస్తాయని నేను విశ్వాసంగా ఉన్నాను' అని సీఈసీ తెలిపారు. ప్రజాస్వామ్య ప్రక్రియలో ఉత్సాహంగా పాల్గొనాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. 'బీహార్‌లోని ఓటర్లంతా ఈ ప్రజాస్వామ్య పండుగను జరుపుకోవాలని నేను విజ్ఞప్తి చేస్తున్నాను. ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవడానికి ముందుకు రావాలి. ప్రతి ఓటరు తమ ఓటు హక్కును వినియోగించుకుంటారని నేను ఆశిస్తున్నాను. జై హింద్, జై భారత్' అని జ్ఞానేశ్‌కుమార్ తెలిపారు.

243 మంది సభ్యులున్న బీహార్ అసెంబ్లీకి ఈ నెల 6, 11 తేదీల్లో రెండు దశల్లో ఎన్నికలు జరగనున్నాయి. ఈ నెల 14న ఓట్ల లెక్కింపు జరుగుతుంది.

మొదటిదశలో 32 శాతం మంది క్రిమినల్స్

బీహార్ అసెంబ్లీ ఎన్నికల మొదటి దశలో పోటీ చేస్తున్న అభ్యర్థుల్లో ముప్పై రెండు శాతం మంది తమపై క్రిమినల్ కేసులు ఉన్నాయని అసోసియేషన్ ఫర్ డెమోక్రటిక్ రిఫార్మ్స్ (ఏడీఆర్), నేషనల్ ఎలక్షన్ వాచ్ చేసిన అధ్యయనంలో తేలింది. మొదటి దశ ఎన్నికల్లో పోటీ చేస్తున్న 1,314 మంది అభ్యర్థులలో 1,303 మంది స్వయంగా సమర్పించిన అఫిడవిట్లను విశ్లేషించగా.. 423 (32 శాతం) మంది అభ్యర్థులు తమపై క్రిమినల్ కేసులు ఉన్నాయని ప్రకటించారు.

# లండన్ చేరుకున్న సిఎం దంపతులు

మొదటి తరువాయి

ప్రజాసేవ, సామాజిక ప్రభావం అంశాల్లో కీలకంగా పని చేసినందుకు డిస్టింగ్విష్డ్ ఫెలోషిప్ అవార్డునూ అందుకోనున్నారు. విశాఖలో ఈ నెల 14, 15 తేదీల్లో జరగనున్న సిఐఐ భాగస్వామ్య సదస్సుకు అక్కడి పారిశ్రామికవేత్తలను ఆహ్వానించేందుకు సోమవారం పలువురు పారిశ్రామికవేత్తలతో సిఎం భేటీ కానున్నారు. ఆక్టోపస్ ఎనర్జీ గ్రూప్ డైరెక్టర్ క్రిస్ ఫ్రిట్జ్ గెరాల్డ్, హిందూజాకు చెందిన వివిధ సంస్థల ఛైర్మన్లు అశోక్ హిందూజా, షోమ్ హిందూజాలతో సిఎం భేటీ కానున్నారు. ఇక రోల్స్ రాయిస్ గ్రూప్ చీఫ్ ట్రాన్స్‌ఫర్మేషన్ ఆఫీసరు నిక్కీ-గ్రాడీ స్మిత్, శ్రామ్ అండ్ మ్రామ్ సంస్థ ఛైర్మన్ శైలేష్ హీరానందాని, శ్యామ్ కో-హోల్డింగ్స్ ఛైర్మన్ సంపత్‌కుమార్‌తో వరుస సమావేశాల్లో పాల్గొనున్నారు. లండన్‌లోని ఇండియన్ హైకమిషనరు దొరైస్వామితో సిఎం భేటీ కానున్నారు.

# సర్‌కి వ్యతిరేకంగా సుప్రీంకు సీఎం స్టాలిన్

మొదటి తరువాయి

రాష్ట్రాల్లో ఈసీ ఏకపక్షంగా ప్రకటించిన సర్, ప్రజల ఓటు హక్కును హరించడం, ప్రజస్వామ్యాన్ని నిలువునా పూడ్చిపెడుతుందనడంలో ఎటువంటి సందేహం లేదని సమావేశం పేర్కొంది. ప్రజాప్రాతినిధ్య చట్టంలోని సెక్షన్ 169 ప్రకారం గెజిట్‌లో నోటిఫికేషన్ జారీ చేసిన తర్వాత మాత్రమే సర్ నిర్వహించాలని స్పష్టం చేసింది. ఆధార్ పన్నెండవ పత్రంగా ఉండాలన్న సుప్రీంకోర్టు ఆదేశాలను పాటించనందున, సర్ చట్టవిరుద్ధమని మండిపడింది. ఓటర్ల పుట్టిన తేదీకి సంబంధించిన పత్రాలను ఇఆర్ఒ కోరినపుడు సమర్పించాలని ప్రకటన పేర్కొందని, అయితే ఎప్పుడు డిమాండ్ చేస్తారు, దరఖాస్తు ఫార్మాట్ ఏమిటి, ఎన్ని రోజులు అనుమతిస్తారు, ఎవరికి సమర్పించాలని అన్న ప్రశ్నలకు సమాధానం లేదని .. అంటే ఓటర్ల పేర్లను తొలగించే ప్రణాళిక ఉన్నట్టు కనిపిస్తోందని తీర్మానం తెలిపింది. సర్‌ను వెంటనే ప్రక టించడంపై కూడా సందేహాన్ని వ్యక్తం చేసింది. నవంబర్ 4 నుండి డిసెంబర్ 4 మధ్య ఈశాన్య రుతుపవనాలు గరిష్టస్థాయికి చేరుకుంటాయని, చాలామంది ఓటర్లు గ్రామీణ రైతులైనందున వారు ఫారాలను సమర్పించడానికి తగినంత సమయం ఉండదని, భారీ వర్షాలవల్ల తలెత్తే అత్యవసర పరిస్థితులను నిర్వహించడంలో రెవెన్యూశాఖ బిజీగా ఉంటుందని, ఈ కాలం ఎస్ఐఆర్‌కి తగినది కాదని తెలిపింది. సర్‌ను నిష్పాక్షికంగా, న్యాయమైన రీతిలో, పారదర్శకంగా నిర్వహించాలని తీర్మానం పునరుద్ఘాటించింది. అన్ని పార్టీలకు సమాన అవకాశాలను కల్పించే బాధ్యతను రాజ్యాంగం ఎన్నికల కమిషన్‌కు అప్పగించిందని, కానీ ఈసీ కేంద్రంలోని అధికార పార్టీకి అనుకూలంగా పనిచేస్తోందని సమావేశం ఆగ్రహం వ్యక్తం చేసింది.

# నవీన్ యాదవ్‌ను ఓడగొట్టేందుకు బీఆర్ఎస్ నేతల కుట్ర

మొదటి తరువాయి




బీఆర్ఎస్ పార్టీకి సహకరిస్తున్నట్లుగా ఉన్న హైడ్రా అధికారుల కుట్రలకు అడ్డుకట్ట వేయాలని, దీనిపై విచారణ చేయాల్సిన అవసరం ఉందని జగ్గారెడ్డి పేర్కొన్నారు. త్వరలోనే హైడ్రా బాధితులను కలుస్తానని, బీఆర్ఎస్ అనుకూల అధికారుల గురించి పూర్తి వివరాలు తెలుసుకొని సీఎం దృష్టికి తీసుకెళ్తానన్నారు. ఇప్పటిదాకా హైడ్రా దాడుల గురించి మాట్లాడని కేటీఆర్.. జూబ్లీహిల్స్ ఎన్నికల నేపథ్యంలో హైడ్రా జపం చేయడం వెనుక అనేక అనుమానాలు ఉన్నాయని ఆయన అన్నారు.

# ప్రపంచకప్ మనదే..

మొదటి తరువాయి

**అమన్‌జోత్ మెరుపు త్రో**

భారత్ నిర్దేశించిన రికార్డు లక్ష్య ఛేదనలో దక్షిణాఫ్రికా ఆరంభంలో గొప్పగా ఆడి దీటుగా బదులిచ్చేలా కనిపించింది. ఓపెనర్లు తంజిమ్ బ్రిట్స్(23), లారా వొల్వార్డ్(101)లు తొలి వికెట్‌కు 51 రన్స్ జోడించారు. అయితే.. అమన్‌జోత్ కౌర్ మెరుపు త్రోతో బ్రిట్స్ రనౌట్ అయింది. ఆ కాసేపటికే అనెకె బాష్‌ను శ్రీచరణి ఎల్బీగా వెనక్కి పంపింది. ఆ తర్వాత సునే లుస్ (25), లారా కీలక భాగస్వామ్యంతో భారత బౌలర్లను విసిగించారు. ఈ జోడీని విడదీసేందుకు బంతిని పార్ట్ టైమ్ స్పిన్నర్ షఫాలీకి అందించిన కెప్టెన్ హర్మన్‌ప్రీత్ ఫలితం రాబట్టింది. లుస్‌ను రిటర్న్ క్యాచ్‌తో వెనక్కి పంపిన షఫాలీ.. ఆ తర్వాతి ఓవర్లో డేంజరస్ మరిజానే కాప్(4)ను పెవిలియన్ చేర్చి మ్యాచ్‌ను మలుపు తిప్పింది. లెగ్ సైడ్ పడిన బంతిని మరిజానే లెగ్ సైడ్ ఆడాలనుకుంది. కానీ, వికెట్ కీపర్ రీచా సూపర్ క్యాచ్ అందుకోవడంతో సఫారీల నాలుగో వికెట్ పడింది. జఫ్తాను ఔట్ చేసిన దీప్తి ఐదో వికెట్ అందించింది. అయితే.. రాధా యదవ్ వేసిన ఓవర్లో నో బాల్‌కు డెర్క్‌సెన్ (35) రెండు సిక్సర్లు బాదగా.. 13 రన్స్ వచ్చాయి. సగం వికెట్లు పడినా కూడా కెప్టెన్ లారాకు తోడుగా డెర్క్‌సన్ దంచేస్తుండగా




సఫారీలకు గెలుపుపై ఆశలు చిగురించాయి. కానీ డెర్క్‌సన్‌నుబౌల్డ్ చేసిన దీప్తి.. సెంచరీ బాదిన లారాను వెనక్కి పంపి మ్యాచ్‌ను టీమిండియా వైపు తిప్పింది. అదే ఊపులో ట్రయాన్(9)ను ఎల్బీగా ఔట్ చేసిన దీప్తి ఐదో వికెట్ ఖాతాలో వేసుకుంది. ఖాక రనౌట్ కాగా .. డేంజరస్ డీక్లెర్క్(18) క్యాచ్‌ను హర్మన్‌ప్రీత్ కౌర్ అద్భుతంగా అందుకుంది. దాంతో. దక్షిణాఫ్రికా ఇన్నింగ్స్ ముగియగా.. మూడోసారి ఫైనల్లో విజేతగా అవతరించింది టీమిండియా.

**అర్ధ శతకాలతో మెరిసిన షఫాలీ, దీప్తి**

వర్షం అంతరాయం కారణంగా గంటన్నర టాస్ ఆలస్యమైన మ్యాచ్‌లో టాస్ ఓడిన భారత్ భారీ స్కోర్ చేసింది. ఓపెనర్ షఫాలీ వర్మ(87), దీప్తి శర్మ(58)లు అర్ధ శతకాలతో కదం తొక్కగా ఫైనల్ చరిత్రలోనే రికార్డు పరుగులు చేసింది టీమిండియా. ఓపెనర్లు సెంచరీ భాగస్వామ్యంతో శుభారంభం ఇచ్చినా మిడిలార్డర్ వైఫల్యంతో 300 మార్క్ అందుకోలేకపోయింది. చివరి పది ఓవర్లో 69 రన్స్ మాత్రమే రావడంతో హర్మన్‌ప్రీత్ సేన 7 వికెట్ల నష్టానికి 298 పరుగులు చేయగలిగింది.

# పెద్దలను వదిలి పేదలపై ' హైడ్రా' జులుం

మొదటి తరువాయి

సచివాలయం, పోలీస్ కమాండ్ కంట్రోల్ సెంటర్, 42 ఫ్లై ఓవర్లు, అండర్ పాస్‌లు బీఆర్ఎస్ ప్రభుత్వమే నిర్మించిందని తెలిపారు. రేవంత్ రెడ్డి సర్కారు వచ్చాక ఒక్క నిర్మాణం చేపట్టలేదని తెలిపారు. పేదల ఇండ్లను అత్యంత దయనీయంగా కూల్చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దలను మాత్రం వదిలేస్తున్నదని విమర్శించారు. "రాష్ట్ర రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చెరువును పూడ్చి ఇల్లు కట్టారు. మరో మంత్రి వివేక్ కూడా హిమాయత్ సాగర్ చెరువు వద్ద ఇల్లు కట్టుకున్నారు. ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి చెరువు మధ్యలోనే ఇల్లు కట్టుకున్నారు. మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి చెరువులోనే ఇల్లు కట్టుకున్నారు. రేవంత్ రెడ్డి అన్న తిరుపతి రెడ్డి దుర్గం చెరువు ఎఫ్‌టీఎల్ లోపల ఇల్లు కట్టుకున్నారంటూ " వీరికి నోటీసులు ఇచ్చే ధైర్యం హైడ్రా చేస్తుందా? అని కేటీఆర్ ప్రశ్నించారు. శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీకి గాజులరామారంలో ఉన్న 11 ఎకరాలకు ప్రభుత్వమే అండగా ఉందని కేటీఆర్ ఆరోపించారు. యుపీలో బుల్డోజర్ తన శరీరంపై నుంచే వెళ్లాలని అడ్డుకుంటున్న రాహుల్ గాంధీ తెలంగాణలో పేదల ఇండ్లపైకి బుల్డోజర్ వెళ్లకుండా రేవంత్ రెడ్డికి ఎందుకు చెప్పడం లేదని ప్రశ్నించారు. తప్పు జరిగితే కూలగొట్టడం తప్పనీ, రెగ్యులరైజ్ చేయాలన్న రేవంత్ రెడ్డి ఇప్పుడెందుకు కూలగొడుతున్నారని ప్రశ్నించారు.

ప్రజలు చరమగీతం పాడుతారు కాంగ్రెస్‌కు కేటీఆర్ హెచ్చరిక

మణుగూరు పార్టీ కార్యాలయంపై కాంగ్రెస్ గూండాలు దాడి చేసి దహనం చేసిన ఘటనపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆదివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో గుండాల రాజ్యం, రౌడీయిజం పెరిగిపోయిందని మండిపడ్డారు. ఈ సంఘటన తెలిసిన వెంటనే కేటీఆర్ ఆ జిల్లా పార్టీ అధ్యక్షులు రేగా కాంతారావుతో ఫోన్‌లో మాట్లాడారు. 60 లక్షల మంది బీఆర్ఎస్ కుటుంబమంతా మణుగూరు పార్టీ శ్రేణులకు తోడుగా ఉంటుందనీ, ధైర్యంగా ఉండాలని కోరారు. త్వరలోనే మణుగూరును సందర్శిస్తానని కేటీఆర్ తెలిపారు. కాంగ్రెస్ పార్టీ రౌడీ మూకలకు, వారి అరాచకత్వానికి భయపడాల్సిన అవసరం లేదన్నారు. కాంగ్రెస్ తెచ్చిన రౌడీల రాజ్యం, అరాచకత్వానికి చరమగీతం పాడే రోజు దగ్గర్లో ఉందని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

**సైన్యంపై వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలి**

భారత సైన్యంపై చేసిన వ్యాఖ్యలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెనక్కి తీసుకోవాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. అవి నీచమైన కామెంట్స్ అని ఆగ్రహం వ్యక్తం చేశారు. భారత ఆర్మీకి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కేవలం ఎన్నికల్లో లబ్ధి కోసం ఆర్మీని రేవంత్ రెడ్డి వాడుకుంటున్నారని మండిపడ్డారు. తమ ప్రాణాలను పణంగా పెట్టి మనలను సురక్షితంగా ఉంచడం వల్లే రాజకీయాలు చేసుకోగలుగుతున్నామని గుర్తుచేశారు. సరిహద్దుల్లో సైన్యం వల్లే అందరం హాయిగా కుటుంబాలతో జీవించగలుగుతున్నామని తెలిపారు. పాకిస్తాన్‌ను ఏ ఉద్దేశంతో పొగుడుతున్నారు? అని ప్రశ్నించారు. రాష్ట్ర ముఖ్యమంత్రిగా మర్యాదగా ప్రవర్తించాలని సూచించారు.

# బాహుబలి' ప్రయోగం సక్సెస్..

మొదటి తరువాయి

భారత భూభాగం నుంచి ప్రయోగించిన అత్యంత భారీ ఉపగ్రహం ఇదే కావడం విశేషం. ఈ మల్టీబ్యాండ్ కమ్యూనికేషన్ శాటిలైట్ భారత దేశ భూభాగంతోపాటు సముద్ర ప్రాంతాల్లో కూడా సేవలందిస్తుంది. ప్రత్యేకించి నేవీ కోసం దీన్ని రూపొందించారు. దేశం చుట్టూ విస్తరించిన సముద్ర ప్రాంతంలో టెలి కమ్యూనికేషన్ సేవలను మెరుగుపరచడం దీని ప్రధాన ఉద్దేశం. దీన్ని జీశాట్-7ఆర్ అని కూడా పిలుస్తారు. 2013 నుంచి సేవలు అందిస్తున్న జీశాట్-7 స్థానంలో దీన్ని ప్రయోగించారు. 15 ఏండ్ల పాటు సేవలు

ఇస్రో ఆదివారం తెలిపిన వివరాల ప్రకారం, ఈ ఉపగ్రహం నిర్దేశిత జియోసింక్రనస్ ట్రాన్స్‌ఫర్ ఆర్బిట్ (జీటీఓ)లో ప్రవేశించింది. ఈ ప్రయోగం పూర్తయిన తర్వాత ఇస్రో చైర్మన్ వీ నారాయణన్ మిషన్ కంట్రోల్ సెంటర్ నుంచి మాట్లాడుతూ, 4,410 కేజీల బరువుగల శాటిలైట్‌ను నిర్దేశిత కక్ష్యలోకి కచ్చితంగా ప్రవేశపెట్టినట్లు తెలిపారు. ఎల్‌వీఎం3కి అత్యధిక బరువును ఎత్తగలిగే సామర్థ్యం ఉండటాన్ని గుర్తు చేస్తూ, దానిని బాహుబలిగా అభివర్ణించారు. ఈ రాకెట్ ఇంతకుముందు అత్యంత ప్రతిష్ఠాత్మకమైన చంద్రయాన్-3ని ప్రయోగించిందని, భారత దేశానికి ఘనతను తెచ్చిపెట్టిందని చెప్పారు. ఆదివారం భారీ శాటిలైట్‌ను ప్రయోగించడంలో విజయం సాధించి భారత దేశానికి మరొక ఘనతను తెచ్చిపెట్టిందన్నారు. ఎల్‌వీఎం3 మొత్తం ఎనిమిదింటిని విజయవంతంగా ప్రయోగించిందని, వీటిలో ప్రయోగాత్మక మిషన్ కూడా ఉందని, దీని సక్సెస్ రేటు నూటికి నూరు శాతం అని వివరించారు. కనీసం 15 ఏళ్లపాటు కమ్యూనికేషన్ సేవలను అందించే విధంగా ఈ శాటిలైట్‌ను డిజైన్ చేసినట్లు తెలిపారు. ఇది స్వయం సమృద్ధ భారత్‌కు మరొక మంచి ఉదాహరణ అని పేర్కొన్నారు. వాతావరణం అనుకూలంగా లేకపోయినా, ఇస్రో శాస్త్రవేత్తలు పరీక్షా కాలాన్ని ఎదుర్కొని, కఠోర శ్రమతో ఈ మిషన్ విజయవంతమయ్యేలా చేశారన్నారు. గతంలో ఇస్రో భారీ శాటిలైట్ల ప్రయోగానికి ఫ్రెంచ్ గయానాలోని కౌరౌ లాంచ్ బేస్‌ను ఉపయోగించుకుంటూ ఉండేది. ఇక్కడి నుంచి 2018 డిసెంబర్ 5న భారీ కమ్యూనికేషన్ శాటిలైట్ జీశాట్-11ను ఏరియన్-5 బీఏ-246 రాకెట్ నుంచి ప్రయోగించింది. దీని బరువు 5,854 కేజీలు. ఇస్రో 1999 నుంచి శ్రీహరికోట నుంచి కస్టమర్ శాటిలైట్లకు లాంచ్ సర్వీసెస్‌ను అందిస్తున్నది. గగన్‌యాన్ మిషన్ కోసం లాంచ్ వెహికిల్‌గా హ్యూమన్ రేటెడ్ ఎల్‌వీఎం3ని ఇస్రో ప్లాన్ చేస్తున్నది. దీనికి హెచ్ఆర్ఎల్‌వీ అని పేరు పెట్టింది.

# నేటి నుంచి హెలికాప్టర్ సర్వే

మొదటి తరువాయి

ఆధ్వర్యంలో ఈ సర్వే నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా సర్వే హెలికాప్టర్ దాదాపు 200 కి.మీ. మేర ప్రయాణిస్తూ సొరంగం తవ్వాల్సిన ప్రాంతంలో భూగర్భంలో 800-1000 మీటర్ల లోతు వరకు ఎలాంటి పరిస్థితులు ఉన్నాయో జల్లెడ పడుతుంది. గత ఫిబ్రవరిలో సొరంగం కుప్పకూలిన ఘటనలో కార్మికులు మృత్యువాత పడడంతో పాటు టన్నెల్ బోరింగ్ మెషీన్ (టీబీఎం) ముక్కలు చెక్కలైంది. దీంతో నిపుణుల కమిటీ సిఫారసుల మేరకు అత్యంత సురక్షిత పద్ధతిలో సొరంగం తవ్వకాలను పునరుద్ధరించడానికి ఈ సర్వే నిర్వహించాలని ప్ర భుత్వం నిర్ణయించింది. ప్రాజెక్టులో భాగంగా రెండు సొరంగాల్లో రెండోదాని తవ్వకాలు పూర్తయ్యాయి. ఒకటో సొరంగాన్ని మొత్తం 43.93 కి.మీ. తవ్వాల్సి ఉండగా.. ఇన్‌లెట్ వైపు నుంచి 13.94 కి.మీ., అవుట్‌లెట్ వైపు నుంచి 20.4 కి.మీ. తవ్వకం ఇప్పటికే పూర్తయింది. మధ్యలో 9.8 కి.మీ. తవ్వాల్సి ఉంది.

సర్వే ఇలా చేస్తారు..

24 మీటర్ల వ్యాసం కలిగిన ట్రాన్స్‌మిటర్ లూప్‌ను హెలికాప్టర్‌కు వేలాడదీస్తారు. హెలికాప్టర్ సొరంగం తవ్వాల్సిన ప్రాంతంపై ఎగురుతుండగా ట్రాన్స్‌మిటర్ లూప్ ద్వారా సర్వే చేస్తారు. అది విద్యుదయస్కాంత తరంగాలను పంపిస్తుంది. అవి భూగర్భంలోని పొరలకు తాకి తిరిగొస్తాయి. వాటిని రిసీవర్ ద్వారా గ్రహించి.. వాటి ఆధారంగా భూగర్భంలో ఎలాంటి నిర్మాణం ఉందో అంచనా వేస్తారు. 800-1,000 మీటర్ల లోతుల్లో ప్రమాదకర పరిస్థితులు ఉన్నాయా? నీళ్లు ఉన్నాయా? వంటి అంశాలను నిపుణులు అధ్యయనం చేస్తారు. తద్వారా సొరంగం తవ్వకాలకు ఎలాంటి టెక్నాలజీ వినియోగించాలో సిఫారసు చేస్తారు.

**సీఎం పర్యటనపై ఆసక్తి**

నల్లగొండ జిల్లాకు సాగు నీరందించే ఎస్ఎల్‌బీసీ పనుల పునరుద్ధరణకు కీలక సర్వే జరగనున్న నేపథ్యంలో నాగర్‌కర్నూలు జిల్లా నల్లమలలో సీఎం రేవంత్ రెడ్డి పర్యటన ప్రాధాన్యం సంతరించుకుంది. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో బిజీగా ఉన్నప్పటికీ సోమవారం ఆయన ఇక్కడకు రానుండడం ఆసక్తికరంగా మారింది. హైదరాబాద్ నుంచి బయలుదేరి మధ్యాహ్నం 12:30 గంటలకు ఆయన మన్నెవారిపల్లికి చేరుకోనున్నారు. అక్కడ పార్టీ అచ్చంపేట నాయకులతో సమావేశమైన తర్వాత సర్వే పరిశీలనలో పాల్గొంటారు. అనంతరం మీడియా సమావేశంలో మాట్లాడతారు.

## 2025 నవంబర్ 3, సోమవారం తెలుగు పంచాంగం




మాసం- పక్షం
కార్తీక మాసం
శుక్ల పక్షం
తిథి
త్రయోదశి: నవంబర్ 3 ఉదయం 5:07
నవంబర్ 4 ఉదయం 2:06 వరకు
చతుర్థి: నవంబర్ 4 ఉదయం 2:06
నవంబర్ 4 రాత్రి 10:36 వరకు
నక్షత్రం
ఉత్తరాభాద్రపదా: నవంబర్ 2
సాయంత్రం 5:03 నవంబర్ 3 మధ్యాహ్నం 3:05 వరకు
రేవతి: నవంబర్ 3 మధ్యాహ్నం 3:05
నవంబర్ 4 మధ్యాహ్నం 12:34 వరకు
శుభ సమయాలు
బ్రహ్మ ముహూర్తం: ఉదయం 4:43 - 5:31
అభిజిత్ ముహూర్తం: మధ్యాహ్నం 11:36 - 12:22
అమృతకాలం: ఉదయం 10:41 - 12:09
అశుభ సమయాలు
రాహుకాలం: ఉదయం 7:44 - 9:09
యమగండం: ఉదయం 10:34- 11:59
గుళికా: మధ్యాహ్నం 1:24 - 2:49
వర్జ్యం: ఉదయం 1:50 - 3:16

# స్లాట్ విధానంతోనే పత్తి కొనుగోళ్లు

**ఎమ్మెల్యే కవ్వంపల్లి**



**ఇల్లంతకుంట, నవంబర్ 2(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
ఇల్లంతకుంట మండల కేంద్రంలో రెండు పత్తి కొనుగోలు కేంద్రాలను ఆదివారం ప్రారంభించిన మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ, రైతులకు పత్తి విక్రయంపై కీలక సూచనలు చేశారు. కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) ఆధ్వర్యంలో స్లాట్ బుకింగ్ విధానంతోనే పత్తి కొనుగోలు జరుగుతోందని ఆయన స్పష్టం చేశారు. అక్రమాలకు అడ్డుకట్ట వేసేందుకు సీసీఐ ఈ కొత్త విధానాన్ని ప్రవేశపెట్టిందని వివరించారు. ధాన్యం తరహాలో కాకుండా, వ్యవసాయ శాఖ అధికారులు ఇచ్చిన సమయానికి మాత్రమే రైతులు పత్తిని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని సూచించారు. స్లాట్ బుకింగ్ విధానం వల్ల రైతులు కేంద్రాల వద్ద పడిగాపులు పడాల్సిన అవసరం ఉండదని తెలిపారు. ఈ ఏడాది పత్తికి మద్దతు ధర క్వింటాలుకు రూ.8,110గా ప్రభుత్వం ప్రకటించిందని గుర్తుచేశారు. సీసీఐ మార్గదర్శకాల ప్రకారం పత్తిలో తేమ శాతం, నాణ్యత ఉంటే గరిష్ఠ ధర లభిస్తుందని వివరించారు. మధ్యదళారులకు విక్రయించి మోసపోకుండా, నేరుగా కొనుగోలు కేంద్రాలకే పత్తిని తీసుకురావాలని రైతులకు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఇల్లంతకుంట మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఐరెడ్డి చైతన్య మహేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ ఎలగందుల ప్రసాద్, మాజీ ఎంపీపీలు ఊట్కూరి వెంకట రమణారెడ్డి, గుడిసె ఐలయ్య యాదవ్, ఏఎంసి డైరెక్టర్లు, పార్టీ నాయకులు పసుల వెంకటి, రాజేశం, సురేందర్ రెడ్డి, తిరుపతి గౌడ్, సత్యారెడ్డి, వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# యువత శక్తిని తెలుసుకుంటే ప్రపంచాన్నే మార్చగలరు

**ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్**



**కుత్బుల్లాపూర్, నవంబర్ 2 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
సర్దార్ వల్లభభాయ్ పటేల్ 150వ జయంతిని పురస్కరించుకొని స్వామి వివేకానంద యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో "3కె రన్"ను ఘనంగా నిర్వహించారు. కుత్బుల్లాపూర్ సర్కిల్ మున్సిపల్ కార్యాలయం సమీపంలో జరిగిన ఈ కార్యక్రమాన్ని బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ ప్రారంభించారు. పలు పాఠశాలలు, కళాశాలల విద్యార్థులు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొని ఉత్సాహాన్ని నింపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వివేకానంద్ మాట్లాడుతూ ౹ యువత తమలోని శక్తిని తెలుసుకొని సమాజ హితం కోసం కృషి చేస్తే ప్రపంచాన్నే మార్చగలరని అన్నారు. మద్యం, డ్రగ్స్ వంటి దుష్ప్రవర్తనల నుండి దూరంగా ఉండి, ఉజ్వల భవిష్యత్తు కోసం కష్టపడాలని సూచించారు. పిల్లల నడవడికపై తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు. రన్ ముగిసిన అనంతరం, ఉత్సాహంగా పాల్గొన్న విద్యార్థులు, యువకులకు ప్రశంసా పత్రాలను ఎమ్మెల్యే స్వయంగా అందజేశారు. కార్యక్రమంలో జీడిమెట్ల సీఐ మల్లేశం, సాయి సిద్ధార్థ హాస్పిటల్ ఎండీ డా. కిరణ్ గ్రంధి, ప్రముఖ వ్యాపారవేత్త మోహన్ రావు, యూత్ అసోసియేషన్ అధ్యక్షులు జల్దా లక్ష్మీనాథ్, సభ్యులు శ్రీకాంత్, మధుబాబు, తిమ్మయ్య, నవీన్, విజయ్, సత్యనారాయణ, శ్రీనివాస్, సందీప్, అల్లావుద్దీన్, సంతోష్ బాబు, ఆనంద్, రమ్మీ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ ప్రాంతాల్లో ఆరోగ్య భరోసాగా 'సుంకిరెడ్డి ఆరోగ్య శిబిరం"



**కల్వకుర్తి, నవంబర్ 2(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
నాగర్‌కర్నూలు జిల్లా కల్వకుర్తి మండలంలోని ఎల్లికట్ట గ్రామంలో ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత మొబైల్ ఆరోగ్య శిబిరం నిర్వహించారు. ఐక్యత ఫౌండేషన్ అధ్యక్షుడు, టాస్క్ కార్యనిర్వాహక అధికారి సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి సహకారంతో ఏర్పాటు చేసిన ఈ శిబిరానికి గ్రామస్థులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. దాదాపు 300 మందికి పైగా పాల్గొనగా, 239 మందికి రక్తపరీక్షలు విజయవంతంగా పూర్తయ్యాయి. గ్రామీణ ప్రాంతాల్లో ప్రాథమిక వైద్య సదుపాయాలు లేకపోవడం, ఆరోగ్యంపై సరైన అవగాహన లేకపోవడం వల్ల చిన్న చిన్న సమస్యలు పెద్ద సమస్యలుగా మారుతున్నాయని, ఈ నేపథ్యంలో "సుంకిరెడ్డి ఆరోగ్య భరోసా" కార్యక్రమాన్ని ప్రారంభించామని సుంకిరెడ్డి తెలిపారు. ఐక్యత ఫౌండేషన్ ద్వారా ఉచిత అంబులెన్స్ సేవలు అందుబాటులో ఉంచినట్లు, కంటి సమస్యలతో బాధపడుతున్న పేద ప్రజల కోసం ఉచిత కంటి వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు వివరించారు. ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలు వైద్య పరీక్షలను నిర్లక్ష్యం చేస్తున్నాయని, అలాంటి వారికోసం గ్రామ స్థాయిలోనే ఆరోగ్య శిబిరాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. వ్యాధులను ప్రారంభ దశలోనే గుర్తించి, తగిన నివారణ చర్యలు సూచించడం, ప్రజల్లో ఆరోగ్య అవగాహన పెంపొందించడం తమ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఈ శిబిరంలో సీబీపీ, క్రియాటినిన్, టోటల్ బిలిరుబిన్, ఆర్బీఎస్, కొలెస్ట్రాల్, ట్రైగ్లిసరైడ్స్ వంటి ముఖ్యమైన పరీక్షలు ఉచితంగా నిర్వహించామని తెలిపారు. ఈ సందర్భంగా గ్రామస్థులు మాట్లాడుతూ ౹ మారుమూల గ్రామాల్లో నివసించే ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని ఇంత గొప్ప కార్యక్రమాన్ని చేపట్టిన సుంకిరెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. విలువైన పరీక్షలు తమ గ్రామంలోనే ఉచితంగా నిర్వహించి, రిపోర్టులు అందజేసినట్లు పేర్కొన్నారు. రిపోర్టుల ఆధారంగా వైద్యుల సూచనలు, సలహాలు అందించడంతో ఆరోగ్యంపై మరింత అవగాహన కలిగిందని, ముందస్తు నిర్ధారణతో తగిన జాగ్రత్తలు తీసుకునే అవకాశం లభించిందని తెలిపారు. తమ గ్రామానికి ఈ సేవలు అందించినందుకు ఎల్లప్పుడూ రుణపడి ఉంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లింగమయ్య, గ్రామ పెద్దలు బంగారయ్య, మధు, కృష్ణయ్య శెట్టి, మల్లారెడ్డి, మధుసూదన్ రెడ్డి, కేశవులు, రవి, నంద్య నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## సిసి రోడ్డు పనులు పరిశీలించిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం



**గాజులరామారం, నవంబర్ 2(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని గాజులరామారం బేగరా బస్తీ వాసుల విన్నపం మేరకు నల్లపోచమ్మ గుడి నుండి మహంకాళి గుడి వరకు రూ.47 లక్షలతో మంజూరైన నూతన సిసి రోడ్డు పనులను మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు కూన శ్రీశైలం శనివారం పరిశీలించారు. బస్తీ వాసులతో కలిసి రోడ్డు పనులను పరిశీలించిన అనంతరం స్థానికులు శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ౹ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో ప్రజాపాలన బలోపేతం అవుతోందని, అభివృద్ధి, సంక్షేమ పథకాల లబ్ధి ప్రజలకు నేరుగా చేరుతోందని పేర్కొన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి ఇంచార్జ్ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు కృషి నిరంతరంగా కొనసాగుతోందని గుర్తుచేశారు. కార్యక్రమంలో ఇంద్రసేనా రెడ్డి, ఇంద్రసేనా గుప్తా, ఆర్. బాలరాజ్, యాంసాగర్, విద్యాసాగర్, లచ్చిరెడ్డి, వెంకట్ రెడ్డి, సురేష్, వెంకట్ స్వామి, జి.వి. రమేష్, శ్రీకాంత్ రెడ్డి, నవీన్ గౌడ్, మురళి గౌడ్, దర్శన్ రెడ్డి, రఘు సాగర్, రఘు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 20న జరిగే బాలోత్సవ జాతరను విజయవంతం చేయాలని పిలుపు

**బాలోత్సవ కమిటీ జిల్లా కన్వీనర్ టి చెన్నయ్య**



**కల్వకుర్తి, నవంబర్ 2(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
ఈనెల 20న కల్వకుర్తి పట్టణంలో బాలోత్సవ కమిటీ ఆధ్వర్యంలో జరగబోయే బాలోత్సవ పిల్లల జాతరను విజయవంతం చేయాలని బాలోత్సవ కమిటీ నాగర కర్నూల్ జిల్లా కన్వీనర్ చెన్నయ్య పిలుపునిచ్చారు. కల్వకుర్తి మున్సిపల్ పట్టణంలోని యూటీఎఫ్ భవనంలో బాలోత్సవ చిన్నపిల్లల జాతరకు సంబంధించిన కర పత్రికను బాలోత్సవ కమిటీ కన్వీనర్ చెన్నయ్య కమిటీ సభ్యులతో కలిసి విడుదల చేశారు. బాలోత్సవ చిన్న పిల్లల జాతర కార్యక్రమానికి కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి, నారాయణరెడ్డి, సాహిత్య కవి ఎమ్మెల్సీ గోరటి వెంకన్న,లతో పాటు వివిధ పార్టీల ముఖ్య నాయకులు హాజరవుతారని ఈ సందర్భంగా అనేక విద్యా,సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా మాజీ అధ్యక్షులు ఏపీ మల్లయ్య,బాలోత్సవ కమిటీ సభ్యులు వెంకటేశ్వర్లు, వెంకటయ్య,కిషోర్, రామేశ్వరయ్య,ఆంజనేయులు, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## డివైజిఎం గా పదోన్నతి పొందిన అధికారిని సన్మానించిన సిఎస్పీ ఉద్యోగులు




**గోదావరిఖని:**
డిజిఎం(ఈ&ఎం)గా పదోన్నతి పొందిన పామర్ల పైడీశ్వర్ ని ఆదివారం ఆర్ జీ వన్ సిఎస్పీ లోని ఉద్యోగులందరూ కలిసి పుష్ప గుచ్ఛం ఇచ్చి శాలువతో సత్కరించారు. ఇటీవలే ఇక్కడికి బదిలీ పై వచ్చి ఇక్కడి సిఎస్పీ లో డ్యామరేజస్ లేకుండా అత్యధిక రేకులను డిస్పాచ్ చేయడం లో అలాగే సిఎస్పీ ఉద్యోగుల సంక్షేమం విషయం లో తనదైన శైలి లో కంపెనీ కి, కార్మికులకు మంచి చేస్తూ అన్ని విధాలా తన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తూ ఉన్న అధికారికి ఇలా పదోన్నతి రావడం పట్ల కార్మికులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సాయి రామ్ నగర్‌లో దొంగల బీభత్సం



బైక్‌ను తీసుకెళ్తున్న దృశ్యం

**బోడుప్పల్, నవంబర్ 2(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని శ్రీ సాయి రామ్ నగర్‌లో మూడు రోజుల క్రితం దొంగలు చొరబడి వరుస చోరీలు జరిపారు. మొదటగా 4వ వీధిలో నివాసముంటున్న శ్రీకాంత్ బైక్‌ను అపహరించిన దొంగలు, అనంతరం 5వ వీధిలో గల్లా అనే ఇంట్లో 5 తులాల బంగారాన్ని దొంగలించారు. గురువారం అర్ధరాత్రి 3 నుంచి 4 గంటల మధ్య యజమాని కుటుంబం బొల్లిగూడెంలో శుభాకార్యానికి వెళ్లిన సమయంలో ఈ చోరీలు జరిగాయి. సీసీ కెమెరాల ఆధారంగా మేడిపల్లి పోలీసులు నిందితుల్లో ఒకరిని శ్రీకాంత్‌గా, మరొకరిని అతని మాజీ ప్రియురాలిగా గుర్తించారు. కేసుకు సంబంధించిన పూర్తి వివరాలు త్వరలో వెల్లడిస్తామని మేడిపల్లి సీఐ గోవర్ధన్ రెడ్డి తెలిపారు.

# పాఠశాల అభివృద్ధికి "పే బ్యాక్ సొసైటీ" సంకల్పం



**తలకొండపల్లి, నవంబర్ 2 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** తలకొండపల్లి మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో అదనపు గదుల నిర్మాణానికి దాతలుగా నిలిచిన కొత్త నరసింహులు–ఈశ్వరమ్మ, కొత్త రామలింగయ్య కమలమ్మ జ్ఞాపకార్థంగా వారి కుటుంబ సభ్యులు దాదాపు రూ.15 లక్షల వ్యయంతో నూతన భవనాన్ని నిర్మించి ప్రారంభించారు. ఎన్నారై వాణి రామకృష్ణ, శివ కుమార్, రాఘవేందర్ లు విద్యార్థుల సౌకర్యార్థం ఈ నిర్మాణానికి కృషి చేశారు. ఓపెనింగ్ అనంతరం పాఠశాల చైర్మన్ పెరుమాండ్ల లలితమ్మ అధ్యక్షతన జరిగిన సమావేశంలో కుటుంబ సభ్యులు మాట్లాడుతూతాము చిన్నతనంలో ఇదే పాఠశాలలో చదివి, అమెరికాలో స్థిరపడే స్థాయికి చేరుకున్నామని గుర్తుచేశారు. చదువుకున్న పాఠశాలకు తమ వంతుగా ఏదైనా చేయాలనే తపనతో "పే బ్యాక్ సొసైటీ" అనే సంకల్పంతో ఈ సేవా కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. గతంలో తమకు ఇలాంటి వసతులు లేకపోయినా, నేటి విద్యార్థులకు అన్ని రకాల సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని, వాటిని సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా చైర్మన్ లలితమ్మ మాట్లాడుతూకొత్త కుటుంబం చిన్ననాటి నుంచే తలకొండపల్లి అభివృద్ధికి దానధర్మాల ద్వారా విశేషంగా కృషి చేస్తోందని కొనియాడారు. వారి సేవా భావనను ఆదర్శంగా తీసుకొని, పాఠశాలలో చదివిన పూర్వ విద్యార్థులు, ఆర్థికంగా స్థిరపడిన వారు "నేటి బాలలే రేపటి పౌరులు" అనే దృక్పథంతో ముందుకు రావాలని పిలుపునిచ్చారు. మండల పాఠశాలల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతుగా తోడ్పాటు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# కుమ్మరోనీపల్లిలో బీజేపీ బూత్ కమిటీ ఏర్పాటు





**అమ్రాబాద్, నవంబర్ 2(నీలగిరి ఎక్స్ ప్రెస్)** అమ్రాబాద్ మండలంలోని కుమ్మరోనీపల్లి గ్రామంలో భారతీయ జనతా పార్టీ బూత్ కమిటీని ఏర్పాటు చేశారు. నవంబర్ 2న జరిగిన ఈ కార్యక్రమంలో 305వ బూత్ అధ్యక్షుడిగా నక్క మల్లేష్, 306వ బూత్ అధ్యక్షుడిగా కుందేళ్ల శివ యాదవ్ నియమితులయ్యారు. మండల ప్రధాన కార్యదర్శి మహేష్ యాదవ్ అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్య అతిథిగా బిజెపి అమ్రాబాద్ మండలం ఎన్నికల బాధ్యతదారు బల్మూరి జానకి హాజరై మాట్లాడారు. బూత్ స్థాయిలో పార్టీని బలోపేతం చేయాలని, కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రతి ఇంటికి చేరవేయాలని సూచించారు. బూత్ అధ్యక్షుల నేతృత్వంలో గ్రామంలోని బిజెపి నాయకులు, కార్యకర్తలు బాధ్యతతో పనిచేసి పార్టీకి మరింత బలాన్ని చేకూర్చాలని పిలుపునిచ్చారు.

# బుగ్గ జాతర పోస్టర్‌లో ప్రోటోకాల్ పాటించని అధికారులపై ఆగ్రహం



**మంచాల, నవంబర్ 2 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** ఆరుట్ల గ్రామంలో నిర్వహించనున్న శ్రీశ్రీశ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామి కార్తీక మాస స్నానం ఉత్సవానికి సంబంధించి విడుదల చేసిన ఆహ్వాన పోస్టర్‌లో బీజేపీ ఎమ్మెల్సీ ఏవీఎన్ రెడ్డి చిత్రపటాన్ని ముద్రించకపోవడంపై బీజేపీ మండల శాఖ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. ప్రోటోకాల్ పాటించకుండా అధికార పార్టీ కార్యక్రమంలా నిర్వహించడంపై మండల అధ్యక్షుడు నూకం రాజు ముదిరాజ్ మండల బీజేపీ కార్యాలయంలో స్పందించారు. ఈ అంశంపై ఎండోమెంట్ శాఖ అధికారులు, స్థానిక మండల అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించారని ఆరోపించారు. ప్రోటోకాల్ ఉల్లంఘనపై సంబంధిత ఉన్నతాధికారులకు పిర్యాదు చేస్తామని తెలిపారు. బుగ్గ జాతర వంటి ప్రజా ఉత్సవాల్లో అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులకు సముచిత స్థానం కల్పించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా నాయకులు మారగొని శ్రీశైలం, పాండాల జంగయ్య గౌడ్, చివురల పాండు, ప్రధాన కార్యదర్శి జగదీశ్వర్ రెడ్డి, సీనియర్ నాయకులు రాజేందర్ రెడ్డి, ప్రకాష్ గుప్త తదితరులు పాల్గొన్నారు.

# నవంబర్ 15న ప్రత్యేక లోక్ అదాలత్




**రాజన్న సిరిసిల్ల, నవంబర్ 2 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** తెలంగాణ హైకోర్టు ఆదేశాల మేరకు నవంబర్ 15న రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యేక లోక్ అదాలత్ నిర్వహించనున్నారు. పెండింగ్ కేసుల పరిష్కారంపై దృష్టి సారించి ఎన్ఐ యాక్ట్, క్రిమినల్, కుటుంబ, మోటార్, సివిల్, బ్యాంక్ కేసులు పరిష్కరించనున్నారు. జిల్లాలో పోలీసు అధికారులతో సమావేశం నిర్వహించి చర్యలు సూచించారు.

# కరీంనగర్‌లో ఉచిత డయాబెటిక్ యోగా శిబిరం




**కరీంనగర్, నవంబర్ 2 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** ప్రపంచ మధుమేహ నెలను పురస్కరించుకుని, లయన్స్ క్లబ్, పతంజలి యోగా సమితి, పోలీస్ కమిషనరేట్ సంయుక్తంగా నవంబర్ 2 నుండి 15 వరకు ఉచిత డయాబెటిక్ యోగా శిబిరం నిర్వహిస్తున్నారు. ప్రతి రోజు ఉదయం 6:00 –7:30 వరకు అస్త్ర కన్వెన్షన్ హాల్, పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో శిబిరం జరుగుతుంది.
యోగా, ప్రాణాయామం, ధ్యానం, ఆరోగ్య పరీక్షలు, ఆహార నియమాలపై నిపుణుల మార్గదర్శకత్వం లభిస్తుంది.
పోలీస్ సిబ్బంది, డయాబెటిస్ బాధితులు, ఆరోగ్యాభిలాషులు పాల్గొనవచ్చు.

# అచ్చంపేట నియోజకవర్గానికి ముఖ్యమంత్రి భరోసా



**అచ్చంపేట, నవంబర్ 2 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గానికి చెందిన శాసనసభ్యుడు వంశీకృష్ణ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కార్యాలయంలో ముఖ్యమంత్రిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవల మెంత తుఫాన్ కారణంగా నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో సంభవించిన నష్టాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. డిండి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ పరిధిలోని నక్కలగండి జలాశయం ముంపునకు గురై, మర్లపాడు తండా పూర్తిగా నీటిలో మునిగిపోయిన విషయాన్ని వివరించారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో జరిగిన నష్టంపై నివేదికలు సిద్ధం చేసి, వాటిని అధికారుల ద్వారా త్వరగా పంపించాలని సూచించారు. ఈ అంశంపై సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, అచ్చంపేట నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తుందని పేర్కొన్నారు.

# విద్యార్థులతో జన్మదిన వేడుకలు జరుపుకున్న ముదుగంటి



**కొండపాక, నవంబర్ 2 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** ఆనంద నిలయంలో గల బాలసదనంలో బాలల హక్కుల ప్రజావేదిక ఆధ్వర్యంలో రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు ముదుగంటి విష్ణువర్ధన్ రెడ్డి జన్మదిన వేడుకలు విద్యార్థుల మధ్య నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర అధ్యక్షుడు వలస సుభాష్ చంద్రబోస్ విద్యార్థులకు నోటుపుస్తకాలు, పిన్నులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ు తెలంగాణ యూత్ ఫోరం ద్వారా ముదుగంటి విష్ణువర్ధన్ రెడ్డి రాష్ట్రవ్యాప్తంగా యువతను చైతన్యపరిచి ఉద్యమానికి నడిపించిన నాయకుడని కొనియాడారు. పేద విద్యార్థుల కోసం ఆయన చేస్తున్న సేవలు ప్రశంసనీయమని పేర్కొన్నారు. బాల కార్మిక నిర్మూలన, బాల్య వివాహాల నివారణకు ఆయన సూచనలతో ప్రజావేదిక ముందుకు సాగుతుందని తెలిపారు. కార్యక్రమంలో బాలసదన ఇంచార్జ్ రమాదేవి, తాళ్లపల్లి వెంకటలక్ష్మి, టీచర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఈ నెల 5న జ్వాలా తోరణోత్సవం



**కరీంనగర్, నవంబర్ 2 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** కార్తీక పౌర్ణమి సందర్భంగా నవంబర్ 5న నగునూర్ దుర్గాభవానీ దేవాలయంలో జ్వాలా తోరణోత్సవం, పల్లకి సేవ, ఉయ్యాల సేవ, సహస్ర దీపారాధన, విశేష హారతులు నిర్వహించనున్నట్లు ఆలయ ఫౌండర్ వంగల లక్ష్మన్ తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

# గణపురంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన





**భూపాలపల్లి, నవంబర్ 2 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** గణపురం పోలీస్ స్టేషన్ ప్రహరీ గోడ, షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణ పనులకు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ కిరణ్ ఖరేలతో కలిసి శంకుస్థాపన చేశారు. మండల కేంద్రాన్ని టూరిజం హబ్‌గా అభివృద్ధి చేయనున్నట్లు, రూ.38 కోట్ల నిధులతో రోడ్డు పనులు, కాటేజీలు, బోటింగ్ ఏర్పాట్లు చేపడుతున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. పోలీస్ స్టేషన్ ఆవరణలో కొత్త క్వార్టర్స్ నిర్మాణానికి కృషి చేస్తామని పేర్కొన్నారు.

**తుఫాన్ బాధిత రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుంది**


టేకుమట్ల మండలం గుమ్మడివెల్లి గ్రామంలో తుఫాన్ ప్రభావిత పంట పొలాలను పరిశీలించిన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, నష్టపోయిన ప్రతి రైతును ప్రభుత్వం ఆదుకుంటుందని హామీ ఇచ్చారు. నష్టపరిహారం అందేలా సమగ్ర సర్వే నిర్వహించి నివేదిక పంపాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు. రైతు కష్టానికి ప్రభుత్వం అండగా ఉంటుందని ధైర్యం చెప్పారు.

# బహిరంగ మద్యపానం పై నిషేధం కొనసాగింపు



**రామగుండం, నవంబర్ 2 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం పై అమల్లో ఉన్న నిషేధాన్ని డిసెంబర్ 1 వరకు పొడిగిస్తున్నట్లు పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా తెలిపారు. అనుమతి లేని డ్రోన్‌లు, డిజే సౌండ్‌లపై కూడా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

# ఖో ఖో పోటీల్లో విజయం సాధించాలి



**కరీంనగర్, నవంబర్ 2 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** రాష్ట్రస్థాయి ఖో ఖో పోటీల్లో ఉమ్మడి జిల్లా జట్లు విజేతలుగా నిలవాలని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ఆకాంక్షించారు. ఎస్ఆర్ఆర్ డిగ్రీ కళాశాలలో జరుగుతున్న శిక్షణ శిబిరాన్ని సందర్శించి, క్రీడాకారులకు ప్రోత్సాహం అందించారు. ఈనెల 7 –9 తేదీల్లో పెద్దపల్లి జిల్లాలో పోటీలు జరగనున్నాయి.

# బాధ్యతను పెంచిన సన్మానం



**కరీంనగర్, నవంబర్ 2 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
ఎస్ఈగా పదోన్నతి పొందిన వరంగల్ డివిజన్ సూపరింటెండెంట్ ఇంజనీర్ చొల్లేటి బుచ్చి రెడ్డిని ప్రవాసీ రెడ్డి పేరెంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూప్రశంసలు, గుర్తింపులు బాధ్యతను పెంచుతాయని, అవార్డులు సేవా ఉత్సాహాన్ని రెట్టింపు చేస్తాయని తెలిపారు. సభ్యులు ఆయన 35 ఏళ్ల సేవలను కొనియాడుతూ త్వరలో ఛీఫ్ ఇంజనీర్ పదోన్నతి పొందాలని ఆకాంక్షించారు.

# కార్మిక సమస్యల పరిష్కారానికి పోరాటం ఉధృతం




**గోదావరిఖని, నవంబర్ 2 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
సింగరేణి కార్మికుల సమస్యలు పరిష్కరించకుంటే సమ్మెకు సిద్ధమని ఏఐటియుసి ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ హెచ్చరించారు. 2014 –2023 మధ్య స్ట్రక్చర్ మీటింగులు జరగక, హామీలు అమలుకాకపోవడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. మెడికల్ బోర్డు, డిపెండెంట్ ఉద్యోగ నియామకాలు, అలవెన్సులపై ఆదాయపు పన్ను, డిస్మిస్ ఉద్యోగుల పునర్నియామకాలు, జూనియర్ అసిస్టెంట్ పరీక్షలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ నెల 6న గనులు, డిపార్ట్మెంట్లలోబీ 8న జీఎం కార్యాలయాల వద్ద నిరసనలు నిర్వహించనున్నట్లు తెలిపారు. సమస్యలు పరిష్కరించకుంటే సీఎం, డిప్యూటీ సీఎంలను కలవడం, అనంతరం జేఏసీ ద్వారా సమ్మెకు పిలుపు ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు.

# స్కాలర్షిప్ రియంబర్స్మెంట్ విడుదల చేయాలి




**కరీంనగర్, నవంబర్ 2 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్ రియంబర్స్మెంట్‌ను తక్షణమే విడుదల చేయాలని యూఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు అల్లెపు అభిలాష్ డిమాండ్ చేశారు. విద్యార్థుల సమస్యలపై ప్రభుత్వం స్పందించకపోతే రాష్ట్రవ్యాప్త ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. రేపటి విద్యా సంస్థల బంద్‌కు యూఎస్ఎఫ్ఐ సంపూర్ణ మద్దతు ప్రకటించింది.

# మాజీ మేయర్ సునీల్ రావుకు ధన్యవాదాలు తెలిపిన రాజశేఖర్



**కరీంనగర్, నవంబర్ 2 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
కో–ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ పాలక మండలి ఎన్నికల్లో కర్ర రాజశేఖర్ ప్యానెల్ విజయం సాధించిన సందర్భంగా, విజయానికి సహకరించిన మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావును ఆయన గృహంలో కలిసి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా రాజశేఖర్‌కు స్వీట్ తినిపించి శాలువాతో సత్కరించిన సునీల్ రావు, మాజీ ఎంపీపీ వాసాల రమేష్.

# గంగాధరలో ఘనంగా సదర్ ఉత్సవాలు



**గంగాధర, నవంబర్ 2 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
మధురానగర్‌లో జరిగిన సదర్ ఉత్సవాల్లో మైత్రి గ్రూప్ చైర్మన్ కొత్త జయపాల్‌రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని సందడి చేశారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం, దున్నపోతుల విన్యాసాలను వీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూహైదరాబాద్‌లో మాత్రమే జరిపే సదర్ ఉత్సవాలు గ్రామ స్థాయిలో జరగడం ఆనందంగా ఉందన్నారు.
రజాకార్ల కాలంలో దున్నపోతుల విన్యాసాలు పోరాట చిహ్నంగా నిలిచినట్లు గుర్తుచేశారు. మాజీ ఎమ్మెల్యే కోడూరి సత్యనారాయణ మాట్లాడుతూఉత్తర భారతదేశంలో సదర్ ఉత్సవాలు కన్నుల పండువగా జరుగుతాయని, హైదరాబాద్‌లో గత 30 ఏండ్లుగా పెద్దఎత్తున నిర్వహిస్తున్నట్లు తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆర్థిక సహాయం అందించడంతో అధికారులు ఏర్పాట్లను పర్యవేక్షించి కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో యాదవ మహాసభ జిల్లా అధ్యక్షుడు నాగారపు సత్యనారాయణ, సామాజిక వేత్త తుడి లచ్చయ్య, మాజీ జడ్పిటిసి సత్తు కనకయ్య, ముక్కెర మల్లేశం, వేముల అంజి తదితరులు పాల్గొన్నారు.

# రక్తదానం చేసిన మనోజ్‌కు అభినందనలు




**రామగుండం, నవంబర్ 2 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
ఇందిరమ్మ కాలనీకి చెందిన మారేపల్లి రాజేశ్వరి కంటి ఆపరేషన్ కోసం గోదావరిఖని ఏరియా హాస్పిటల్‌లో చికిత్స పొందుతుండగా, రక్తం అవసరమై డివిజన్ అధ్యక్షుడు మడిపెల్లి మల్లేష్ స్పందించారు. వెంటనే కటుకు వినయ్ మిత్రబృందాన్ని సంప్రదించగా, సభ్యుడు మనోజ్ హాస్పిటల్‌కు చేరుకొని రక్తదానం చేశారు. ఈ సందర్భంగా మడిపెల్లి మల్లేష్ మాట్లాడుతూ"ప్రాణం పోసేందుకు డాక్టరే అవ్వాల్సిన పనిలేదు, రక్తదానం చేస్తే చాలు" అని పేర్కొన్నారు. 24/7 అందుబాటులో ఉండి సేవలందిస్తున్న కటుకు వినయ్ మిత్రబృందం సేవలు అభినందనీయమని, రక్తదాతలందరికీ బాధితుల తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని అన్నారు.

# రైతన్నకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం



**సుల్తానాబాద్, నవంబర్ 2 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
తుఫాను ప్రభావంతో పంటలు నష్టపోయిన రైతులను ఆదుకుంటామని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు హామీ ఇచ్చారు. ఆదివారం గర్రెపల్లి, ఐతరాజుపల్లి, నర్సాపూర్, ఎలిగేడు గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూరైతులు అధైర్యపడవద్దని, నష్టాలను అంచనా వేయాలని అధికారులకు సూచించినట్లు తెలిపారు. ఎలాంటి కటింగులు లేకుండా ధాన్యం కొనుగోలు చేస్తామని, 48 గంటల్లోగా రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేస్తామని హామీ ఇచ్చారు. వడ్ల తేమ 17 శాతం లోపు ఉండేలా రైతులు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. రైస్ మిల్లులకు తిరగాల్సిన అవసరం లేకుండా, ట్రక్ షీట్లతోనే రైతులు ఇంటికి వెళ్లొచ్చని తెలిపారు. కేంద్రాల్లో సమస్యలు ఉంటే నేరుగా తనను సంప్రదించాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్, వ్యవసాయ మార్కెట్ చైర్మన్, సింగిల్ విండో చైర్మన్లు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# జాడి శ్రీనివాస్‌కు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పదవి



**కరీంనగర్, నవంబర్ 2 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
తెలంగాణ జాగృతి టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం సాయంపేట పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జాడి శ్రీనివాస్ నియమితులయ్యారు. ఉపాధ్యాయ సమస్యలపై అవగాహన కలిగిన ఆయనను సంస్థ వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత నియమించారు. నియామకంపై ధర్మారం ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు.

# ప్రైవేట్ విద్యాసంస్థల బంద్ కు ఎస్ఎఫ్ఐ మద్దతు



**కరీంనగర్, నవంబర్ 2 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
పెండింగ్ స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ప్రైవేట్ విద్యాసంస్థలు చేపట్టిన బంద్‌కు ఎస్ఎఫ్ఐ సంపూర్ణ మద్దతు ప్రకటించింది. జిల్లా కార్యదర్శి గజ్జెల శ్రీకాంత్ మాట్లాడుతూ విద్యార్థుల హక్కులను కాలయాపన చేయడం సిగ్గుచేటు అని, తక్షణమే రూ.10,300 కోట్ల బకాయిలు విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విద్యారంగం అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని కోరారు.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చిత్తశుద్ధికి నిదర్శనం



**కరీంనగర్, నవంబర్ 2 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
నగునూర్‌లో ఇందిరమ్మ ఇళ్ల భూమిపూజలో పాల్గొన్న సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మాట్లాడుతూప్రతి కుటుంబానికి పక్కా ఇల్లు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమన్నారు. నియోజకవర్గంలో 3,500 ఇండ్లు నిర్మిస్తున్నామని, మిగిలిన అర్హులకూ విడతల వారీగా ఇళ్లు అందిస్తామని తెలిపారు.

# ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు



**హుజురాబాద్, నవంబర్ 2 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
ప్రధానోపాధ్యాయురాలు కోలే సరోజిని, సబ్బని శివాజీ పదవి విరమణ సందర్భంగా హుజురాబాద్ సిటీ సెంట్రల్ ఫంక్షన్ హాల్‌లో ఘనంగా సన్మాన సభ నిర్వహించారు. విద్యారంగంలో దీర్ఘకాల సేవలందించిన వారిని శాలువాతో సత్కరించి, బొకేతో అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ పద్మశాలి సంఘం రాష్ట్ర కార్యదర్శి చిలుకమారి శ్రీనివాస్, 25వ వార్డు కాంగ్రెస్ నాయకుడు కె.ఆర్ బిక్షపతి మంద, సీనియర్ రిపోర్టర్ ఆర్‌సీ ఇంచార్జ్ కిరణ్ కుమార్, ఎర్రోళ్ల సదానందం తదితరులు పాల్గొన్నారు.


# ప్రిన్సిపల్ వేధింపులపై అధికారుల విచారణ



**షాద్ నగర్, నవంబర్ 2 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
నాగర్‌కర్నూల్ గురుకుల కళాశాల ప్రిన్సిపల్ శైలజ తీరుపై విద్యార్థులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఆదివారం 44 నెంబర్ జాతీయ రహదారిపై విద్యార్థినులు నిరసన చేపట్టారు. విద్యార్థుల ఫిర్యాదుల నేపథ్యంలో సాంఘిక సంక్షేమ శాఖ జోనల్ చైర్మన్ నిర్మల, ఏసిపి లక్ష్మీనారాయణ, సీఐ విజయ్ కుమార్ కళాశాలను సందర్శించి విద్యార్థులను వేర్వేరుగా విచారించారు. ఫీజుల వసూలు, వంట సరుకుల దుర్వినియోగం, భోజన సమస్యలు, బెదిరింపులపై ఆధారాలు ఉన్నాయని విద్యార్థులు తెలిపారు. వాస్తవాలను వెలికితీసేందుకు విచారణ కమిటీ ఏర్పాటు చేసి, తగిన చర్యలు తీసుకుంటామని అధికారులు హామీ ఇచ్చారు. విద్యార్థులు శాంతంగా చదువులు కొనసాగించాలని సూచించారు.

# ఉపాధ్యాయులు ప్రభుత్వ విద్యారంగాన్ని పరిరక్షించాలి

## మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి




**ఆమనగల్లు, నవంబర్ 2 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** ప్రభుత్వ విద్యారంగ బలోపేతానికి ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేయాలని రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి సూచించారు. హైదరాబాద్‌లో జరిగిన పదవి విరమణ సన్మాన సభలో కొత్తపేట జిల్లా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత ఇట్టే కృష్ణారెడ్డి రజిత దంపతులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య తగ్గిపోతుండటం ఆందోళనకరమని, ఉపాధ్యాయులు విద్యార్థులతో అనుబంధం పెంచి, నిస్వార్థ సేవతో విద్యారంగాన్ని పరిరక్షించాలన్నారు. ప్రైవేట్ పాఠశాలల్లో 36 లక్షల మంది విద్యార్థులు ఉండగా, ప్రభుత్వ పాఠశాలల్లో సంఖ్య 18 లక్షలకు తగ్గిందని తెలిపారు. వృత్తి విలువలను నిలబెట్టేలా ఉపాధ్యాయులు సమాజసేవకు పునరంకితం కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ దయానంద్, మాజీ ఎమ్మెల్యే కత్తి నరసింహ రెడ్డి, ఎస్టీయూ రాష్ట్ర అధ్యక్షుడు భీమనాథుని రవి, ప్రధాన కార్యదర్శి సదానందం గౌడు, పర్వత్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు బి.వెంకటేశ్వర్లు, లిక్కీ అను రుద్రా రెడ్డి, ఎంఈఓ రామారావు, శృతిలయ అకాడమీ చైర్మన్ దార్ల చిత్తరంజన్ దాస్, ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ప్రజాప్రతినిధులు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# హుతాత్మ దివస్ సందర్భంగా రక్తదాన శిబిరం




**మంచాల, నవంబర్ 2 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** మంచాల మండల కేంద్రంలోని రెడ్డి మ్యారేజ్ హాల్‌లో ఆదివారం బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో హుతాత్మ దివస్ రక్తదాన శిబిరం నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ మహేశ్వరం జిల్లా అధ్యక్షుడు సౌకుంట్ల శ్రీనివాస్, ప్రకండ కార్యదర్శి బల్కె శివకుమార్ పాల్గొని, 1990లో కరసేవలో ప్రాణత్యాగం చేసిన కొఠారి బ్రదర్స్ సేవలను స్మరించుకున్నారు. వారి జ్ఞాపకార్థంగా ప్రతి సంవత్సరం రక్తదాన శిబిరాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా యువకులు పెద్ద సంఖ్యలో రక్తదానంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో ప్రకండ అధ్యక్షుడు నారి విష్ణు, ప్రచార ప్రముఖ్ రావుల రాజశేఖర్, బజరంగ్ దళ్ కన్వీనర్ వికాస్, వెంకటేష్, నరసింహ, చంద్రశేఖర్, అశ్వాల బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

# 2027 జనగణన ముందస్తు శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించిన కలెక్టర్ : ఇలా త్రిపాఠి





**నల్లగొండ, నవంబర్ 2 (నీలగిరి ఎక్స్ ప్రెస్)** జనగణన కార్యక్రమంలో భాగంగా తిప్పర్తి మండలం లో నిర్వహించనున్న 2027- జనగణన ముందస్తు కార్యక్రమాన్ని జాగ్రత్తగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్ లను ఆదేశించారు. 2027 జనాభా లెక్కల సేకరణ లో భాగంగా తెలంగాణ రాష్ట్రంలో 3 ప్రాంతాలలో ముందస్తు గణన కార్యక్రమాన్ని పైలట్ పద్ధతిలో చేపట్టేందుకు ఎంపిక చేయగా, పట్టణ ప్రాంతంలో జిహెచ్ఎంసి, గ్రామీణ ప్రాంతంలో నల్గొండ జిల్లాలోని తిప్పర్తి మండలం, గిరిజన ప్రాంతంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలు ఉన్నాయి. ఇందులో భాగంగా తిప్పర్తి మండలంలోని మామిడాల, ఇండ్లూరు, సర్వారం, తిప్పర్తి ,జంగారెడ్డిగూడెంలలో జనగణన చేయనున్నారు. ఇందుకుగాను 35 మంది ఎన్యుమరేటర్లు, 6 మంది సూపర్వైజర్లకు ఉద్దేశించి తిప్పర్తి రైతు వేదికలో ఆదివారం నుండి 3 రోజులపాటు నిర్వహించే శిక్షణ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదివారం ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ. మొదటి సారిగా డిజిటల్ పద్ధతిలో జనగణన నిర్వహిస్తున్నందున ఎలాంటి తప్పులు లేకుండా నిర్వహించాలని, క్షేత్రస్థాయిలో ఏవైనా సమస్యలు వస్తే రాష్ట్ర స్థాయికి ఈ సమస్యలను తీసుకువెళ్లడం ద్వారా సరిచేసుకునేందుకు అవకాశం ఉంటుందని చెప్పారు. ఈ ముందస్తు జనగణన కార్యక్రమంలో భాగంగా ఈ నెల 10 నుండి 15 వరకు పైన పేర్కొన్న 5 గ్రామాలలో ఎన్యుమరేటర్లు ఇండ్లకు వెళ్లి మొబైల్ యాప్ లో ఇండ్లను మ్యాపింగ్ చేయడం జరుగుతుంది. అనంతరం ఈనెల 15 నుండి 30 వరకు ఇంటింటికి వెళ్లి నిర్దేశించిన ప్రొఫార్మాలో డిజిటల్ విధానంలో జనాభా లెక్కలను పూర్తి వివరాలతో సేకరించడం జరుగుతుంది. మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, రాష్ట్ర గణాంక శాఖ జెడి లాజరస్, నల్గొండ ఆర్డీవో వై. అశోక్ రెడ్డి, తదితరులు మాట్లాడారు. తహసీల్దార్ రామకృష్ణ తదితరులు ఉన్నారు.

# వొకేషనల్ జాబ్ మేళాలో ఆరుట్ల విద్యార్థుల విజయకేతనం




**ఉప్పల్, నవంబర్ 2 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** ఉప్పల్ జెడ్పీహెచ్ఎస్‌లో ఇటీవల నిర్వహించిన వొకేషనల్ జాబ్ మేళాలో ఇంటర్ పూర్తి చేసిన 1200 మంది విద్యార్థులు పాల్గొనగా, 250 మంది ఎంపికయ్యారు. ఈ మేళాలో తెలంగాణా పబ్లిక్ స్కూల్ ఆరుట్ల వొకేషనల్ విద్యార్థులు 25 మంది పాల్గొని, వారిలో 15 మంది ఉద్యోగ అవకాశాలు పొందారు. ఎంపికైన విద్యార్థులకు ఆఫర్ లెటర్లు ఏఎస్పీడీ రాధా రెడ్డి, జాయింట్ డైరెక్టర్ వెంకట నర్సమ్మ, వొకేషనల్ స్టేట్ కోఆర్డినేటర్ నాగేశ్వర్ రావు, కోఆర్డినేటర్ అభిషేక్ రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. కార్యక్రమంలో వొకేషనల్ టీచర్లు మెండు రాజవర్ధన్ రెడ్డి, చింతకింది రామలతా పాల్గొన్నారు.

# ఆరోగ్య కేంద్రం, గురుకుల పాఠశాలపై కలెక్టర్ ఆగ్రహం



**సిద్దిపేట, నవంబర్ 2 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** అక్బర్‌పేట -భూంపల్లి మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ కె.హైమావతి ఆదివారం ఆకస్మికంగా సందర్శించారు. అటెండ్, ఓపీ రిజిస్టర్లు పరిశీలించి, కేవలం ఏఎన్ఎం, అటెండర్ మాత్రమే విధుల్లో ఉండటంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. రూల్స్‌కు విరుద్ధంగా సెలవులు తీసుకుంటే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. పేద ప్రజలకు పీహెచ్సీ సేవలు విస్తరించేలా వైద్యం అందించాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలోనే వైద్యం చేయించుకోవాలని, పౌష్టిక ఆహారం, శుభ్రమైన నీటి వినియోగంపై సూచనలు చేశారు. అనంతరం మీరుదొడ్డి మండలంలోని అల్వాల్ గ్రామంలో ఉన్న బాలుర గురుకుల పాఠశాల, జూనియర్ కళాశాలను సందర్శించి మధ్యాహ్న భోజన ప్రక్రియను పరిశీలించారు. ఆహార పదార్థాల నాణ్యతను తనిఖీ చేసి, కాలం చెల్లినవి వాడకూడదని వంట సిబ్బందిని ఆదేశించారు. డైనింగ్ హాల్, వంట గది అపరిశుభ్రంగా ఉండటంపై ఆగ్రహం వ్యక్తం చేసి, స్వయంగా శుభ్రత పనులు పర్యవేక్షించారు. దోమల వ్యాప్తి నివారణకు పరిసరాలు ఎల్లప్పుడూ శుభ్రంగా, డ్రైగా ఉండాలని సూచించారు. గురుకుల ప్రిన్సిపల్, సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిసిఓకు ఫోన్ ద్వారా ఆదేశించారు.

# అర్బన్ బ్యాంక్ ఎన్నికల్లో నైతిక విజయం మా ప్యానల్‌దే :

## -వెలిచాల రాజేందర్ రావు



**కరీంనగర్, నవంబర్ 2(నీలగిరి ఎక్స్ ప్రెస్)** అర్బన్ బ్యాంక్ ఎన్నికల్లో తమ ప్యానల్ నైతిక విజయం సాధించిందని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ ఇన్‌చార్జి వెలిచాల రాజేందర్ రావు తెలిపారు. కొద్దిపాటి ఓట్ల తేడాతో ఓటమి చెందినా, ప్రజల మద్దతుతో గట్టి పోటీ ఇచ్చామని పేర్కొన్నారు. కర్ర రాజశేఖర్ బీఆర్ఎస్ బీజేపీ అపవిత్ర పొత్తుతో అనైతికంగా గెలిచారని ఆరోపించారు. బ్యాంకు వ్యవస్థ అస్తవ్యస్తంగా మారిందని, పారదర్శకత కోసం నిర్మల భరోసా ప్యానల్‌ను బరిలోకి దింపినట్లు తెలిపారు. మహిళా అభ్యర్థికి 1150 ఓట్లు, ఎస్సీ అభ్యర్థితో సహా మరికొందరు 600 -700 ఓట్లు సాధించారని వివరించారు. 850 ఓట్లు చెల్లనివిగా పడ్డాయని, తగిన అవగాహన కల్పించలేకపోయామని పేర్కొన్నారు. కాంగ్రెస్ మద్దతుతో స్వతంత్రంగా క్లీన్ ప్యానల్ ఏర్పాటు చేసి కార్యకర్తల్లో ఉత్సాహం నింపామని తెలిపారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ విజయానికి శాయశక్తుల కృషి చేస్తామని స్పష్టం చేశారు. గెలిచిన డైరెక్టర్లు ఉయ్యాల ఆనందం, అనరాసు కుమార్‌ను శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. సమావేశంలో కాంగ్రెస్ నాయకులు చిందం శ్రీనివాస్, తాంద్ర శంకర్, ఎం.ఏ. కరీం, కాసరపు కిరణ్, గండి గణేష్, అనంతుల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# జూబ్లీ హిల్స్ ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

## నవీన్ యాదవ్ గెలుపు కోసం ప్రచారంలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి




**కడ్తాల్, నవంబర్ 2 ( నీలగిరి ఎక్స్ ప్రెస్ )** జూబ్లీ హిల్స్ ఉప ఎన్నికల ప్రచారం రోజురోజుకు విస్తృతంగా రసవత్తరంగా కొనసాగుతుంది. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు కోసం కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి, కల్వకుర్తి కాంగ్రెస్ ముఖ్య నేతలతో కలిసి ఆదివారం జూబ్లీ హిల్స్ లో నవీన్ యాదవ్‌కు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. యూసుఫ్ గుడలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ తమ పూర్తి బాధ్యతగా భావించి జూబ్లీ హిల్స్ లో ప్రచారం మరింత స్పీడప్ చేయాలని నాయకులకు ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలు వివరించాలనీ చేతి గుర్తుకు అత్యధిక ఓట్లు వేసి నవీన్ యాదవ్ గెలిపించాలని అ దిశగా నాయకులందరూ ఓటర్లను అభ్యర్థించాలని కోరారు.

# నేడు విద్యుత్ వినియోగదారుల అవగాహన సదస్సు

**మహేశ్వరం, నవంబర్ 2 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** విద్యుత్ వినియోగదారుల దినోత్సవం సందర్భంగా నేడు ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు తుక్కుగూడ మామిడిపల్లి విద్యుత్ సబ్‌డివిజన్ కార్యాలయంలో వినియోగదారుల అవగాహన సదస్సు నిర్వహించనున్నారు. ఈ సదస్సులో లో వోల్టేజ్, బిల్లుల్లో హెచ్చు-తగ్గులు, పేరు మార్పిడి, కేటగిరీ మార్పులు తదితర వినియోగదారుల సమస్యలను స్వీకరించి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు .కందుకూరు, మహేశ్వరం, పహాడిషరీఫ్, బాలాపూర్ మండలాల వినియోగదారులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఏడిఈ శంకర్ కోరారు.

# ఈనెల 20న జరిగే బాలోత్సవ జాతరను విజయవంతం చేయాలని పిలుపు

## బాలోత్సవ కమిటీ జిల్లా కన్వీనర్ టి చెన్నయ్య



**కల్వకుర్తి, నవంబర్ 2(నీలగిరి ఎక్స్ ప్రెస్):** ఈనెల 20న కల్వకుర్తి పట్టణంలో బాలోత్సవ కమిటీ ఆధ్వర్యంలో జరగబోయే బాలోత్సవ పిల్లల జాతరను విజయవంతం చేయాలని బాలోత్సవ కమిటీ నాగర్ కర్నూల్ జిల్లా కన్వీనర్ చెన్నయ్య పిలుపునిచ్చారు. కల్వకుర్తి మున్సిపల్ పట్టణంలోని యూటీఎఫ్ భవనంలో బాలోత్సవ చిన్నపిల్లల జాతరకు సంబంధించిన కర పత్రికను బాలోత్సవ కమిటీ కన్వీనర్ చెన్నయ్య కమిటీ సభ్యులతో కలిసి విడుదల చేశారు. బాలోత్సవ చిన్న పిల్లల జాతర కార్యక్రమానికి కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి, నారాయణరెడ్డి,సాహిత్య కవి ఎమ్మెల్సీ గోరటి వెంకన్న,లతో పాటు వివిధ పార్టీల ముఖ్య నాయకులు హాజరవుతారని ఈ సందర్భంగా అనేక విద్యా,సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా మాజీ అధ్యక్షులు ఏపీ మల్లయ్య,బాలోత్సవ కమిటీ సభ్యులు వెంకటేశ్వర్లు, వెంకటయ్య,కిషోర్, రామేశ్వరయ్య, ఆంజనేయులు, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడ భీమన్న గుడిలో భక్తుల రద్దీ



**వేములవాడ, నవంబర్ 2(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
శ్రీరాజరాజేశ్వరస్వామివారి ఆలయానికి అనుబంధంగా ఉన్న భీమన్న గుడిలో ఆదివారం భక్తుల రద్దీ నెలకొంది. కార్తీక మాసం సందర్భంగా భక్తులు ఉదయం నుంచే ఆలయానికి తరలివచ్చారు. అర్చకులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించగా, భక్తులు లఘు దర్శనం ద్వారా రాజన్న స్వామిని దర్శించుకున్నారు. కోడె మొక్కులు చెల్లించుకుంటూ, కార్తీక దీపాలు వెలిగించి భక్తిశ్రద్ధలతో సేవలో పాల్గొన్నారు.

# అక్రమంగా నిర్మిస్తున్న నాలుగో అంతస్తు సీజ్



**కరీంనగర్, నవంబర్ 2(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
ముకరంపురలో అనుమతులు లేకుండా నిర్మిస్తున్న నాలుగో అంతస్తును పట్టణ ప్రణాళిక అధికారులు సీజ్ చేశారు. శంకర్ అనే వ్యక్తి హైకోర్టు ఆదేశాలను ఉల్లంఘిస్తూ అనధికారికంగా నిర్మాణం చేపట్టడంతో మున్సిపల్ చట్టం ప్రకారం చర్యలు తీసుకున్నట్లు అధికారులు తెలిపారు. తిరిగి ఆదేశాలు వచ్చే వరకు ఎలాంటి నిర్మాణాలు కొనసాగించరాదని స్పష్టం చేశారు.

# అర్బన్ బ్యాంక్ ఎన్నికల్లో కర్ర రాజశేఖర్ ప్యానల్ విజయం



**కరీంనగర్, నవంబర్ 2(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
కరీంనగర్ సహకార అర్బన్ బ్యాంక్ ఎన్నికల్లో కర్ర రాజశేఖర్ ప్యానల్ ఘనవిజయం సాధించింది. ఆదివారం ఉదయం వెలువడిన ఫలితాల్లో కర్ర రాజశేఖర్, సాయి కృష్ణ, దేశ వేదాద్రి వేదం, కిషన్, బండి ప్రశాంత్, తాడ వీరారెడ్డి, సరిళ్ల రతన్ రాజ్, వరాల జ్యోతి, ముద్దసాని శ్వేతలు విజయం సాధించారు. అలాగే వెలిచాల రాజేందర్ రావు బలపరిచిన అనురాసు కుమార్, ఉయ్యాల ఆనందం, స్వతంత్ర అభ్యర్థి కన్న సాయి కూడా గెలుపొందారు. నూతన పాలకవర్గం త్వరలో ప్రమాణ స్వీకారం చేయనుంది.

# బద్దిపోచమ్మ ఆలయంలో భక్తుల సందడి



**వేములవాడ, నవంబర్ 2(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామి వారి అనుబంధ ఆలయమైన బద్దిపోచమ్మ దేవాలయంలో కార్తీక మాసం సందర్భంగా భక్తుల రద్దీ కొనసాగుతోంది. వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన భక్తులు రాజన్న స్వామి, భీమేశ్వర స్వామి దర్శనం అనంతరం బద్దిపోచమ్మ అమ్మవారిని దర్శించుకుని బోనం మొక్కులు చెల్లించుకున్నారు. పెద్ద సంఖ్యలో భక్తుల రాకతో ఆలయ ప్రాంగణం సందడిగా మారింది.

# మహిళల కార్తీక దీపోత్సవం



**ధర్మపురి, నవంబర్ 2(నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో కార్తీక ద్వాదశి సందర్భంగా మహిళల దీపోత్సవం భక్తిశ్రద్ధలతో జరిగింది. నారాయణ స్వరూపంగా కొలిచే ఉసిరి చెట్టు వద్ద పెద్ద సంఖ్యలో మహిళలు దీపాలు వెలిగించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం బ్రాహ్మణోత్తములకు దీపాలను దానంగా సమర్పించి, దక్షిణ తాంబూలాలు అందజేశారు. ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది.

# 317 బాధితులను తక్షణమే ఆదుకోవాలి

- డీఎస్సీడివో పోస్టులకు అనుమతి ఇవ్వాలి తెలపాలి
- జాక్ట్ పోస్టులను జూనియర్ అసిస్టెంట్లుగా కన్వెర్ట్ చేయాలి
- టీజీఎస్సీడిడి ఎం ఎస్ ఏ డిమాండ్....






**నల్గొండ, నవంబర్ 02(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖలో 317 బాధిత ఉద్యోగులకు తక్షణమే న్యాయం చేయాలని ఎస్సీడిడి మినిస్టీరియల్ స్టాఫ్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఉప్పు సత్యనారాయణ డిమాండ్ చేశారు. సుదూర ప్రాంతంలో 317 జీవో బాధితులు పనిచేస్తున్నారని ఆయన వాపోయారు. తెలంగాణ షెడ్యూల్డ్ కులాల ఎస్ సి డి డి స్టాఫ్ అసోసియేషన్ రాష్ట్ర కార్యవర్గ సమావేశం నల్లగొండలోని టీఎన్జీవో కేంద్ర కార్యాలయంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా టీఎన్జీవో సెక్రెటరీ జె.శేఖర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఉప్పు సత్యనారాయణ మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న 12 డిఎస్డివో పోస్టులను, సూపరెంటెండెంట్ పోస్టులను తక్షణమే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. సోషల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ లో ఖాళీలను తక్షణమే నింపాలని ఆయన డిమాండ్ చేశారు. సూపరెంటెండెంట్ పోస్టులకు గెజిటెడ్ హెూదా కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. ముఖ్యఅతిథిగా హాజరైన టీఎన్జీవో జిల్లా కార్యదర్శి ఉద్యోగస్తుల సమస్యలకు తక్షణమే మోక్షం కలిగించాలని ప్రభుత్వాన్ని కోరారు. దీర్ఘకాలంగా పెండింగ్ లో ఉన్న పిఆర్సి మరియు ఆర్థిక బకాయిలను చెల్లించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. హాస్టల్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు రణధీర్ మాట్లాడుతూ హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్లకు సూపరింటెండెంట్ లకు 1:1 బేసిక్ లో పదోన్నతి కార్యక్రమం ఉన్న పదోన్నతులు ఉండాలని అన్నారు. టిజి ఎస్ సి డిడి ఎం ఎస్ ఏ రాష్ట్ర ఉపాధ్యక్షులు జి.జైపాల్ ఆధ్వర్యంలో జరిగిన కార్యవర్గ సమావేశంలో ఎన్ టీఎన్జీవో జిల్లా అసోసియేట్ ప్రెసిడెంట్ రాజు, హెచ్ డబ్ల్యు ఓస్ జిల్లా కార్యదర్శి సత్యనారాయణ, సలహాదారులు జె.సజన్ కుమార్, ఉమెన్స్ వింగ్ స్టేట్ ప్రెసిడెంట్ శ్రీమతి కె.లత, బి.గోపాలకృష్ణ, జి.సుధీర్, రహీముద్దీన్, కోశాధికారి కే.జీవన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఇటికల వెంకటేష్, కె.సంపత్ కుమార్, శశికళ, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎం.సంజీవ, ఫైనాన్స్ కమిటీ కన్వీనర్ శ్రీనివాస్ వెక్కిరాల, కార్యవర్గ సభ్యులు ఎన్.చంద్రశేఖర్, ఆర్వీఆర్ ప్రసాద్, రవి వర్మ విజయవర్ధన్, ఎ.రమేష్, హర్షవర్ధన్, అస్లాం తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా టిజి ఎస్సీడిడి మినిస్టీరియల్ స్టాఫ్ అసోసియేషన్ ఉమెన్స్ వింగ్ స్టేట్ ప్రెసిడెంట్ గా శ్రీమతి కే.లత కు, స్టేట్ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా జి.జైపాల్ కు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు విజయవర్ధన్ కు, ఈ ఈసందర్భంగా నియామక పత్రాలు అందజేశారు. అనంతరం ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఆధితులను, ఆహుతులను నిర్వాహకులు ఘనంగా సత్కరించారు.

ఫిఫ్త్ జోన్ కమిటీ ఏర్పాటు ఇదిలా ఉండగా ఎస్సీ డి లోఎంఎస్ ఎ ఫిఫ్త్ జోన్ కమిటీకి ఫైవ్ మెన్ కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కమిటీలో యాదాద్రి జిల్లా కేంద్ర సూపరింటెండెంట్ జ్యోతిర్మయి, కుమారస్వామి, డి.ప్రసాద్, రాధ తదితర పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో బిఎల్ఆర్ గడపగడప ప్రచారం




**జూబ్లీహిల్స్, నవంబర్ 2(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు కోసం మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి తన బృందంతో గడపగడప ప్రచారం నిర్వహిస్తున్నారు. ప్రజల్లో కనిపిస్తున్న స్పందన చూస్తే నవీన్ యాదవ్ విజయం ఖాయమని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ ప్రచార కార్యక్రమంలో మిర్యాలగూడ వార్డు కౌన్సిలర్లు, కార్యకర్తలు బండి వీరయ్య, శీలం వీరాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ అభివృద్ధికి నవీన్ యాదవ్ గెలుపే మార్గం: కేఎల్ఆర్



**మహేశ్వరం, నవంబర్ 2(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ విజయం కోసం మహేశ్వరం నియోజకవర్గ ఇన్‌చార్జి కిచ్చెన్న లక్ష్మారెడ్డి నేతృత్వంలో ప్రచారం జోరుగా సాగుతోంది. డివిజన్, బూత్ వారీగా హస్తం నేతలు ఇంటింటి ప్రచారంలో పాల్గొంటున్నారు. యువజన కాంగ్రెస్, మహిళా నేతలు కూడా విస్తృతంగా మద్దతు తెలుపుతున్నారు. నవీన్ యాదవ్‌ను భారీ మెజార్టీతో గెలిపించి రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డికి బహుమతి ఇవ్వాలని కేఎల్ఆర్ పిలుపునిచ్చారు. బీజేపీకి డిపాజిట్ గల్లంతు ఖాయమని వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్ నేతలు సెంటిమెంట్ రాజకీయాలతో ఓటర్లను మోసం చేస్తున్నారని విమర్శించారు. గత 10 ఏళ్ల బీఆర్ఎస్ పాలనలో చెరువులు, పార్కులు కబ్జా చేసి నగరాన్ని నాశనం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. జూబ్లీహిల్స్ అభివృద్ధి కాంగ్రెస్ చేతులలోనే సాధ్యమని కేఎల్ఆర్ స్పష్టం చేశారు. ఈ ప్రచార కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు.

# నేరేడ్మెట్‌లో సంఘ శతాబ్ది పథ సంచలన్





**నేరేడ్మెట్, నవంబర్ 2(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
సంఘ శతాబ్ది సందర్భంగా నేరేడ్మెట్ నగరంలోని సాయినాథ్ పురం, మారుతీ నగర్, లక్ష్మి నగర్, ఆర్కే హౌసింగ్ సొసైటీ, వెంకటేశ్వర నగర్, గీతానగర్ వీధుల్లో స్వయం సేవకులు దేశభక్తి నినాదాలతో పథ సంచలన్ నిర్వహించారు. కాలనీల ప్రజలు పూల వర్షంతో స్వాగతం పలికారు. ఈ సంచలన్ ద్వారా సంఘ శతాబ్ది ఉత్సాహాన్ని ప్రజల్లోకి చేర్చారు.అనంతరం జనబ్యుదయ సంగలో జరిగిన సమావేశంలో సికింద్రాబాద్ విభాగ కార్యవాహ శ్రీ బర్తెపూడి శ్రీనివాస్ జీ మాట్లాడుతూ, గత శతాబ్దంలో రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ చేసిన సేవా కార్యక్రమాలు, సంఘ్ శాకల ప్రాముఖ్యత, సమాజంలో కలిగించిన మార్పులు వివరించారు. నేరేడ్మెట్ స్వయం సేవకులు, స్థానిక ప్రజలు ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు.


# పాకిస్థాన్‌లో బాంబులు పేలితే కాంగ్రెస్ ఫ్యామిలీకి నిద్ర ఉండదు



**న్యూఢిల్లీ – నవంబర్ 2(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
పహల్గాం ఉగ్రదాడి కి ప్రతీకారంగా జరిగిన ఆపరేషన్ సిందూర్ షాక్ నుంచి పాకిస్థాన్, కాంగ్రెస్ పార్టీ ఇంకా కోలుకోలేకపోయాయని ప్రధాని నరేంద్ర మోదీ ఎద్దేవా చేశారు. ఆ ఆపరేషన్ సమయంలో దాయాది దేశంలో ఉగ్రస్థావరాలపై బాంబులు పడుతుంటే.. ఇక్కడ కాంగ్రెస్ రాజకుటుంబం నిద్రలేని రాత్రులు గడిపిందని విమర్శించారు. బీహార్ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఆరాలో నిర్వహించిన ప్రచార సభలో ప్రతిపక్షాలపై ప్రధాని మోదీ విరుచుకుపడ్డారు. 'జంగల్‌రాజ్'ను బీహార్ ప్రజలు మర్చిపోలేదని, ఆ నేతలు చరిత్రలోనే అత్యంత దారుణమైన ఓటమిని చవిచూడబోతున్నారని విమర్శించారు. ఆర్జేడీకి అనుకూలంగా సీఎం అభ్యర్థిని ప్రకటించాలని కాంగ్రెస్ అనుకోలేదని, తేజస్వి యాదవ్‌ను ముఖ్యమంత్రి అభ్యర్థిగా అంగీకరించేందుకు హస్తం పార్టీ ఎప్పుడూ సిద్ధంగా లేదని, కాంగ్రెస్ తలపై తుపాకీ ఎక్కుపెట్టి మరీ ఆర్జేడీ ఆ అవకాశాన్ని దక్కించుకుందని ఆరోపించారు. ఎన్నికల అనంతరం ఆ పార్టీల నేతలు పరస్పరం పోట్లాడుకుంటారని మోదీ చెప్పారు. మహా కుంభమేళాను ఇరుపార్టీల నేతలు అవమానించారని, ఓ కాంగ్రెస్ నేత ఛట్ పూజను అపహాస్యం చేశారని, ఇకపై ఎవరూ అలా చేసేందుకు ధైర్యం చేయలేనంతగా గుణపాఠం నేర్పాలి ఓటర్లను కోరారు. జాతీయ భద్రతకు, సైన్యానికి మా ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తుందని చెప్పారు. వన్ ర్యాంక్ వన్ పెన్షన్‌ను అమలు చేస్తున్నామని, జమ్మూకశ్మీర్‌లో ఆర్టికల్ 370ని రద్దు చేశామని చెప్పారు. ఉగ్రవాదులను వారి గడ్డపైనే శిక్షించాలని ప్రతిజ్ఞ చేశామని, ఆపరేషన్ సిందూర్ రూపంలో దాన్ని నెరవేర్చామని ప్రధాని అన్నారు. పొరుగు దేశంలోని ఉగ్రస్థావరాలపై దాడులు చేస్తున్నప్పుడు కాంగ్రెస్ రాజకుటుంబానికి నిద్ర కరవైందని విమర్శించారు. ఇందిరాగాంధీ హత్య అనంతరం చెలరేగిన హింసను ప్రస్తావిస్తూ.. 1984లో దాదాపు ఇదే సమయంలో ఢిల్లీలో సిక్కులను ఊచకోత కోశారని, ఆ మారణహోమం విషయంలో కాంగ్రెస్ ఇంకా క్షమాపణ చెప్పలేదని, దోషులను ప్రోత్సహిస్తోందని అన్నారు

# మమ్ములను ఘర్షణలతో బిజీగా ఉంచాలన్నదే భారత్ వ్యూహం..


## భారత్ తరపున అఫ్గాన్ పరోక్ష యుద్ధం చేస్తోంది



**న్యూఢిల్లీ నవంబర్ 2(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
దాయాది పాకిస్థాన్ మరోసారి భారత్ పై పిచ్చి ప్రేలాపనలు చేసింది. ఘర్షణలతో తమను ఎప్పుడూ బిజీగా ఉంచాలనే వ్యూహాలను భారత్ అనుసరిస్తోందని ఓ వార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో పాకిస్థాన్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ ఆరోపించారు. అఫ్గానిస్థాన్ తో పాకిస్థాన్ ఘర్షణల నేపథ్యంలో భారత్‌పై ఆసిఫ్ ఈ నింద మోపారు. అదేవిధంగా అఫ్గాన్‌తో తాజా ఘర్షణలు ఆపేందుకు ఖతార్, టర్కీ చేస్తున్న మధ్యవర్తిత్వ ప్రయత్నాలు ఆశాజనకంగా ఉన్నాయని ఖవాజా అన్నారు. అయితే తూర్పు, పశ్చిమ సరిహద్దుల ఘర్షణల్లో తాము నిమగ్నమయ్యేలా భారత్ ప్రణాళికలు రచిస్తోందని ఆరోపించారు. అఫ్గాన్ ఘర్షణలు, ఆపరేషన్ సింధూర్‌ను ప్రస్తావిస్తూ ఆసిఫ్ ఈ వ్యాఖ్యలు చేశారు. అఫ్గానిస్థాన్ మాజీ అధ్యక్షుడు అష్రఫ్ ఘనీ కాలం నుంచి భారత్ తమపై పరోక్ష యుద్ధం చేస్తోందని ఆరోపించారు. దీనికి సంబంధించి తమ వద్ద ఆధారాలు ఉన్నాయన్నారు. అవసరమైతే వాటిని బయటపెడతామన్నారు. ఇంతకుముందు కూడా భారత్ తరపున అఫ్గాన్ పరోక్ష యుద్ధం చేస్తోందంటూ ఆసిఫ్ రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేశారు. తమ దేశంలో అఫ్గాన్ వాసులు అక్రమంగా ఉండటాన్ని పాక్ అంతర్జాతీయ స్థాయిలో లేవనెత్తిందని ఆసిఫ్ పేర్కొన్నారు. అఫ్గాన్ నుంచి ఏదైనా చట్టవిరుద్ధమైన కార్యకలాపాలు జరిగితే దానికి ఆ దేశమే జవాబుదారీగా ఉంచే నిబంధనలు చర్చల్లో ఉన్నాయన్నారు. తమవైపు నుంచి ఎలాంటి శత్రు కార్యకలాపాలు జరగడం లేదన్నారు. అఫ్గానిస్థానే కాల్పుల విరమణ ఉల్లంఘనకు పాల్పడుతోందని ఆరోపించారు. ఇటీవల పాక్-అఫ్గాన్ సరిహద్దుల్లో నెలకొన్న ఘర్షణల నేపథ్యంలో ఇరుదేశాల మధ్య సంబంధాలు మరింత క్షీణించాయి. ఈ క్రమంలో కాల్పుల విరమణ కొనసాగింపునకు రెండు దేశాలు ఇటీవల అంగీకరించాయి. సయోధ్య కుదిర్చేందుకు టర్కీ, ఖతార్‌లు ప్రయత్నిస్తున్నాయి.

# ట్రంప్ టారిఫ్ పాలసీ ఓ 'ఎకనామిక్ టెర్రరిజం'

## బాబా రాందేవ్




**న్యూఢిల్లీ నవంబర్ 2(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అనుసరిస్తున్న ఆర్థిక విధానాలను పతంజలి సహ వ్యవస్థాపకుడు బాబా రామ్‌దేవ్ తీవ్రంగా విమర్శించారు. దానిని టారిఫ్ టెర్రరిజం గా అభివర్ణించారు. మూడో ప్రపంచ యుద్ధ పరిస్థితుల్లో దానిని ఆర్థిక యుద్ధంగా పేర్కొన్నారు. స్వదేశీ వస్తువులనే కొనుగోలు చేయాలన్న విధానం ఆర్థిక యుద్ధానికి సరైన సమాధానం అవుతుందా..? అన్న మీడియా ప్రశ్నపై రామ్‌దేవ్ స్పందించారు. ట్రంప్ అనుసరించే సామ్రాజ్యవాద, విస్తారవాద పోకడలతో పోలిస్తే స్వదేశీ ఉద్యమం మెరుగైందని చెప్పారు. సమష్టిగా ఆర్థికాభివృద్ధి సాధించేందుకు అది అవసరమైనదని తెలిపారు. టారిఫ్ టెర్రరిజం అత్యంత ప్రమాదకరమైనదని అన్నారు. ఇప్పుడు మూడో ప్రపంచ యుద్ధం అంటూ ఉంటే అది ట్రంప్ చేస్తున్న ఆర్థిక యుద్ధమేనని విమర్శించారు. ఈ యుద్ధంలోనైనా కనీసం పేద దేశాలను జాగ్రత్తగా చూసుకోవాలని సూచించారు. అధికారంలో ఉన్న వాళ్ళు సామ్రాజ్యవాద, విస్తరణ పోకడలకు పోతున్నారని పేర్కొన్నారు. ప్రపంచంలో శక్తి అతికొద్ది మంది వ్యక్తుల చేతిలోనే కేంద్రీకృతం కావాడాన్ని బాబా రామ్‌దేవ్ తప్పుపట్టారు. ప్రతి ఒక్కరూ తమ హద్దుల్లో ఉండాలని, సాటి మనిషిని పైకి తీసుకురావాలని సూచించారు. స్వదేశీ అనే నినాదం ఎవరిపైనా ఆధారపడకుండా స్వయంసమృద్ధి సాధించడం అని బాబా చెప్పారు.

# 22 ఏళ్లకే బిలియనీర్లుగా భారత టెకీలు



**వాషింగ్టన్ నవంబర్ 2(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
: కృత్రిమ మేధ (ఏఐ) రిక్రూట్‌మెంట్ స్టార్టప్ మెర్కర్ వ్యవస్థాపకులు అత్యంత పిన్న వయసులోనే స్వయంకృషితో బిలియనీర్లుగా ఎదిగిన ఘనతను సాధించారు. 2008లో మార్క్ జుకర్‌బర్గ్ 23 ఏళ్ల వయసులో సాధించిన రికార్డును చెరిపేశారు. ఈ రికార్డును 22 ఏళ్ల వయసులో బ్రెండన్ ఫుడీ, ఆదర్శ్ హిరేమఠ్, సూర్య మిధా సొంతం చేసుకున్నారు. వీరు ముగ్గురూ హైస్కూల్ ఫ్రెండ్స్. ఫోర్బ్స్ వెల్లడించిన వివరాల ప్రకారం, మెర్కర్ ఇటీవలి 350 మిలియన్ డాలర్ల ఫండింగ్‌తో ఈ కంపెనీ విలువ 10 బిలియన్ డాలర్లకు చేరింది. దీంతో ఈ కంపెనీ సీఈవో ఫుడీ, సీటీఓ ఆదర్శ్, బోర్డ్ చైర్మన్ సూర్య తక్కువ వయసులోనే స్వయం కృషితో బిలియనీర్లుగా ఎదిగినవారిగా రికార్డు సృష్టించారు.

# ప్రపంచంలో అతి పెద్ద మ్యూజియం ఈజిప్టులో ప్రారంభం



**కైరో :- నవంబర్ 2(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
ప్రపంచంలో అతి పెద్ద మ్యూజియం శనివారం నుంచి సాధారణ ప్రజల సందర్శన కోసం అందుబాటులోకి వచ్చింది. ఈజిప్ట్‌లోని గీజా పిరమిడ్ల సమీపంలో ఉన్న ఈ గ్రాండ్ ఈజిప్షియన్ మ్యూజియం సందర్శనకు ఏటా 80 లక్షల మంది వస్తారని అంచనా. దీనిని దాదాపు రూ. 8,878 కోట్ల ఖర్చుతో, 5 లక్షల చదరపు మీటర్ల విస్తీర్ణంలో నిర్మించారు. దీనిలో 1,00,000కుపైగా ప్రాచీన కళాఖండాలు ఉన్నాయి. 7,000 సంవత్సరాల ఈజిప్ట్ చరిత్రను ఇక్కడ ప్రదర్శిస్తున్నారు. ఈ మ్యూజియంలో యువరాజు టుటాంఖమున్ సమాధి ప్రత్యేక ఆకర్షణ.

# డీఎంహెచ్ఓ కార్యాలయం ముట్టడికి సిపిఐ పిలుపు



**నాగర్ కర్నూల్, నవంబర్ 2(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో ప్రభుత్వ ఆసుపత్రుల్లో నెలకొన్న సమస్యల పరిష్కారం, ప్రైవేటు ఆసుపత్రుల అడ్డగోలు దోపిడీపై నిరసనగా సిపిఐ జిల్లా సమితి ఆధ్వర్యంలో డీఎంహెచ్ఓ కార్యాలయాన్ని ముట్టడించనున్నట్లు జిల్లా కార్యదర్శి ఎస్ఎండి ఫయాజ్ ప్రకటించారు. సోమవారం నిర్వహించే ఈ కార్యక్రమానికి జిల్లావ్యాప్తంగా పార్టీ శ్రేణులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్య సిబ్బంది, పరికరాలు, మందుల కొరతతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఆరోగ్యం విషయంలో తక్షణ వైద్యం అందకపోతే ప్రాణాపాయం ఏర్పడుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రైవేటు ఆసుపత్రులు ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘిస్తూ అధిక ఫీజులు వసూలు చేస్తూ పేద, మధ్య తరగతి ప్రజలను దోపిడీ చేస్తున్నాయని విమర్శించారు. ఈ సమస్యలపై ప్రభుత్వాన్ని పలుమార్లు సంప్రదించినా ఫలితం లేకపోవడంతో ముట్టడి కార్యక్రమానికి దిగుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు ఎం. బాల నరసింహ పాల్గొననున్నారని వెల్లడించారు.

# అంబేద్కర్ విగ్రహానికి 350వ జ్ఞానమాల సమర్పణ



**బోడుప్పల్, నవంబర్ 2(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
ప్రతి ఆదివారం నిర్వహించే జ్ఞానమాల సమర్పణ కార్యక్రమంలో భాగంగా ఈ ఆదివారం 350వ వారంలోనూ అంబేద్కర్ ఆశయా సాధన సమితి ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి జ్ఞానమాల సమర్పించారు. నత్తి మైసయ్య నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమానికి బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ డిప్యూటీ మేయర్ కొత్త స్రవంతి కిషోర్ గౌడ్, మాజీ వార్డు సభ్యులు నత్తి జంగమ్మ, భావన నిర్మాణ రాష్ట్ర అధ్యక్షులు నత్తి మైసయ్య ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా స్రవంతి మాట్లాడుతూ డా. బి.ఆర్. అంబేద్కర్ ప్రపంచంలోనే గొప్ప జ్ఞానమేధావి అని కొనియాడారు. ఆయన రచించిన రాజ్యాంగం వల్లే బడుగు, బలహీన వర్గాలకు రాజకీయ, ఉద్యోగ అవకాశాలు లభిస్తున్నాయని పేర్కొన్నారు. నత్తి మైసయ్య మాట్లాడుతూ గతంలో 1700 రోజుల రిలే నిరాహార దీక్ష చేపట్టిన అనుభవాన్ని గుర్తుచేసుకున్నారు. తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్‌లో కూడా ఈ తరహా జ్ఞానమాల కార్యక్రమాలు విస్తరించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో అంబేద్కర్ ఆశయా సాధన సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# క్రైస్తవులపై హింస కొనసాగితే.. నైజీరియాలో దాడులు చేస్తాం



**వాషింగ్టన్ – నవంబర్ 2(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
నైజీరియాలో క్రైస్తవులపై జరుగుతున్న దాడులను అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ తీవ్రంగా ఖండించారు. క్రైస్తవులకు వ్యతిరేకంగా జరుగుతున్న హింసకు ప్రతిగా నైజీరియాలో దాడులు చేస్తామని శనివారం హెచ్చరించారు. సర్వ సన్నద్ధంగా ఉండాలని రక్షణ (యుద్ధ) శాఖకు ఆదేశాలు జారీ చేశారు. క్రైస్తవులపై సాగుతున్న హత్యాకాండను నైజీరియా ప్రభుత్వం అనుమతించిన పక్షంలో దానికి అందజేస్తున్న అన్ని రకాల సాయాన్ని తక్షణమే నిలిపివేస్తానని ఆయన సామాజిక మాధ్యమం ద్వారా తెలియజేశారు. ఇలాంటి భయానక దాడులు జరుపుతున్న ఇస్లామిక్ ఉగ్రవాదులను పూర్తిగా తుడిచిపెడతామని స్పష్టం చేశారు. అయితే ఆ ఉగ్రవాద గ్రూపులేమిటో ఆయన వివరించలేదు. 'మేము కనుక దాడి చేస్తే అది వేగవంతంగా, తీవ్రంగా ఉంటుంది. నైజీరియా ప్రభుత్వం వేగంగా కదలడం మంచిది' అని ట్రంప్ తన పోస్టులో సూచించారు. కాగా ట్రంప్ హెచ్చరికలపై నైజీరియా ప్రభుత్వం ఇంకా స్పందించలేదు. నైజీరియాను తమ విదేశాంగ శాఖ 'ఆందోళన కలిగించే దేశాల' జాబితాలో చేర్చుతుందని ట్రంప్ శుక్రవారం ప్రకటించారు. ఇదిలావుండగా అల్లర్లను అదుపు చేయడానికి మరిన్ని ప్రయత్నాలు చేయాలని మానవ హక్కుల బృందాలు నైజీరియా ప్రభుత్వాన్ని కోరాయి. బోకో హరామ్, ఇతర సాయుధ గ్రూపులు ప్రాణాంతక దాడులకు పాల్పడుతుండడంతో నైజీరియాలో పరిస్థితులు క్షీణించాయి.